ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
గుంటూరు జిల్లా వార్తలు
5
ఆదివారం 4 ఫిబ్రవరి 2024






ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో కౌంటింగ్ సెంటర్ ఏర్పాటు చేయబోయే గదులను పరిశీలిస్తున్న కలెక్టర్, జేసీ, కమిషనర్

వలంటీర్లతో సమన్వయం



గుంటూరు, ఫిబ్రవరి 3 (ఆంధ్రజ్యోతి): ప్రజలకు స్వచ్ఛందంగా సేవలందించేందుకు వలంటీర్లు నియమితులయ్యారు. అయితే ఈ వ్యవస్థని వైసీపీ సమన్వయకర్తలు దుర్వి నియోగం చేస్తోన్నారు. వలంటీర్ల ద్వారా వచ్చే ఎన్నికల్లో తమకు రాజకీయంగా లబ్ధి చేకూర్చేలా నేతలు ప్రణాళికలు రూపొందిం చారు. ప్రతి ఇంటితో వలంటీర్లకు నేరుగా సంబంధం ఉన్న ఉంది. వారి క్లస్టర్ పరిధిలో ప్రతీ ఒక్కరి ఆధార్ నెంబర్లు కూడా ఉన్నాయి. వాటి ఆధారంగా చేసుకుని పోలింగ్ బూత్‌ల ఓటర్ జాబితాల్లో ఓటర్లు గుర్తించి వారికి సంబంధించిన సమస్త సమాచారాన్ని సేకరిస్తున్నారు. ఒక్కో వలంటీర్‌కి సమాచార సేకరణకు సంబం ధించి ప్రత్యేక ప్రొఫార్మాను కూడా ఇచ్చారు. వాటిలో డోర్ నెంబరు, ఓటరు పేరు, కులం, ఉపకులం, ఓటరు ఐడీ నెంబరు, పీఎస్ నెంబరు, మొబైల్ నెంబరు, హోదా, ఇతర చిరునామాలో ఉన్న వారి వివరాలను పూర్తి చేయించి ఆ డేటాని తీసుకుంటున్నారు. కొన్ని రోజుల నుంచి వారి క్లస్టర్ పరిధిలో ఇంటింటికి వెళ్లి ఆరోగ్యశ్రీ కార్డులు డౌన్‌లోడింగ్ చేసుకోమని కోరుతున్నారు. పనిలో పనిగా ఇంట్లో అందరికి ఓట్లు ఉన్నాయా, లేవా ఒకసారి తుది ఓటర్ల జాబితాలో చూసుకోవాలని చెబుతున్నారు. అలా సమాచారాన్ని సేకరించి ఆ వివరాలను వైసీపీ సమన్వయకర్తల కార్యాలయాలకు చేర వేస్తున్నారు. ఈ డేటా ఆధారంగా గుర్తించే తటస్థ ఓటర్లను వారి వైపునకు తిప్పుకునేందుకు చర్యలు చేపట్టనున్నట్లు సమా చారం. సంక్షేమ పథకాలు ఇస్తామనో, వ్యక్తిగత పనులు చేసి పెడతామనో చెప్పి తమ వైపునకు తిప్పుకోవాలని వైసీపీ నేతలు చూస్తున్నారు. ఇదే సమయంలో ఇంకా ఓటర్ల జాబితాలో క్లెయిమ్‌లు దాఖలు చేసే అవకాశం ఉండటంతో తమకు అనుకూ లంగా లేని వారి ఓట్లు తొలగించేందుకు గుట్టుచప్పుడు కాకుండా దరఖాస్తులు పెట్టించే అవకాశం లేకపోలేదు. ఈ విధంగా వలంటీర్లను అడ్డు పెట్టుకుని ఎన్నికల్లో వైసీపీ సమన్వయకర్తలు తొండాట ఆడి గెలుద్దామని ఇప్పటి నుంచే అక్రమమార్గానికి తెర లేపారని పలువురు విమర్శిస్తున్నారు. అయితే దీనికి ఎన్నికల సంఘం ఏ విధంగా చెక్ పెడుతుందో చూడాలి.

వలంటీర్లను సమన్వయం చేసుకుని ఓటర్లకు తమవైపు తిప్పుకునేందుకు వైసీపీ సమన్వయకర్తలు ప్రయత్నాలు మొద లు పెట్టారు. ఎన్నికల సమీపిస్తున్న తరుణంలో సమన్వ యకర్తలు వలంటీర్ల సేవలను పూర్తిగా సద్వినియోగం చేసు కుంటున్నారు. ఎన్నికల కార్యక్రమాలకు సంబంధించి వలం టీర్లను ఉపయోగించరాదని ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది. అయితే వాటిని పట్టించుకోని వైసీపీ సమన్వ యకర్తలు అనధికారికంగా వలంటీర్లను ఉపయోగించి ఓటర్ల సమస్త వివరాలను సేకరిస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీ గెలిస్తేనే వలంటీర్లు ఉంటారు లేదంటే ఉద్యోగాలు పోతాయ్ అని చెప్తూ వారిని ఉపయోగించు కుంటున్నారు. ఓటర్ల సమస్త వివరాలను వలంటీర్ల ద్వారా సేకరించి అనుకూలురు ఎవరు.. వ్యతిరేకులు ఎవరు.. తటస్తులు ఎవరు.. ఎవరిని ఎలా లొంగ తీసుకోవాలి అని వైసీపీ నేతలు ఇప్పటి నుంచే ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ఈ క్రమంలో వలంటీర్లతో ప్రాంతాల వారీగా సమావేశాలు పెట్టి మరీ వారికి నేతలు ప్రత్యేకంగా ఆదేశాలు జారీ చేస్తున్నారు.



వలంటీర్లకు ఇచ్చిన ఫారంలు

- వైసీపీ సమన్వయకర్తలకు ఓట్ల సేవ
- ఓటర్ల సమాచారం కార్యాలయాలకు చేరవేత
- ఎపిక్ నెంబర్లు, పోలింగ్ బూత్, కులం, ఫోన్ నెంబర్ల సేకరణ
- ఎన్నికల్లో తమకు లబ్ధి చేకూర్చేలా
- వలంటీర్ల ద్వారా ఓటర్లపై ఒత్తిడి

తల పట్టుకుంటోన్న వలంటీర్లు..

గుంటూరు: ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ అధికార పార్టీ నేతల ఒత్తిళ్లు పెరుగుతుండటంతో కొందరు వలంటీర్లు తలలు పట్టుకుంటున్నారు. సంక్షేమ పథకాలను అర్హులకు అందించటంలో వలంటీర్లను నమ్ముకున్న ప్రభుత్వం, వచ్చే ఎన్నికల్లోనూ గెలుపు భారాన్ని కూడా వారిపైనే మోపేందుకు ప్రయత్నాలు చేస్తోంది. ఎన్నికల్లో వైసీపీని గెలిపించాల్సిన బాధ్యత మీదే అంటూ బాహాటంగానే ఆదేశాలు జారీ చేస్తున్నారు. మరోసారి అధికారం లోకి వస్తే వలంటీర్ల గౌరవ వేతనాలు పెరుగుతాయని కూడా ఆశచూపుతున్నారు. ఎన్నికల్లో వైసీపీ ఓడితే మీకే నష్టం.. మీ ఉద్యోగాలు ఊడతాయ్ అని హెచ్చరించి మరీ వారితో రాజకీయ పనులు చేయించుకుంటున్నారు. ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాలను ఇస్తున్నాం.. ఇవి కొనసాగాలంటే వైసీపీకి ఓటు వేయాలంటూ ఓటర్లకు తెలిజేయాలని వలంటీర్లకు నేతలు ఆదేశాలు జారీ చేస్తున్నారు. ప్రభుత్వం నుంచి గౌరవ వేతనం పొందుతున్న వలంటీర్లను పార్టీ కార్యకలాపాలకు వినియోగిం చటంపై విమర్శలు వ్యక్తమవుతున్నా అధికార పార్టీ నేతలు ఖాతరు చేయటం లేదు.

ఓట్ల లెక్కింపు ఏర్పాట్లపై ముందస్తు పరిశీలన

- ఏఎన్‌యూలో ఈవీఎంల భద్రత, కౌంటింగ్ కేంద్రాలు

గుంటూరు, ఫిబ్రవరి 3 (ఆంధ్రజ్యోతి): రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని ఏడు శాసనసభ, ఒక లోక్‌సభ నియోజకవర్గానికి సంబంధించి ఓటింగ్ అనంతరం ఈవీఎంల భద్రత, కౌంటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయబోయే ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని పలు విభాగాలను కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి పరిశీలించారు. శనివారం ఆయన జాయింట్ కలెక్టర్ రాజకుమారి, గుంటూరు నగర కమిషనర్ కీర్తి చేకూరితో కలసి ఏఎన్‌యూని సందర్శించారు. వర్సిటీలోని సివిల్, మెకానికల్, ఎలక్ట్రానిక్ ఇంజనీరింగ్ విభగాలతో పాటే బి.ఏఆర్‌సీ బ్లాకులను పరిశీలించి సంబంధిత అధికారులకు తగు సూచనలు చేశారు. ఈవీఎంల రిసెప్షన్ కౌంటర్ల ఏర్పాటుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో తెనాలి సబ్ కలెక్టర్ ప్రఖార్‌జైన్, స్పెషల్ కలెక్టర్లు స్వాతి, రవీంద్రరావు, ఆర్డీవో శ్రీఖర్, డీఆర్‌డీఏ పీడీ హరిహరనాథ్, హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్ వేణుగోపాల్, సర్వే ఏడీ నాగశేషు, తహశీల్దార్లు పాల్గొన్నారు.

తహసీల్దార్లు రిలీవింగ్ కావాలని ఆదేశాలు

సార్వత్రిక ఎన్నికల ప్రకియ నేపథ్యంలో బదిలీ అయిన తహసీల్దార్లు తక్షణమే విధుల నుంచి రిలీవింగ్ కావాలని కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి ఆదేశించారు. సంబంధిత మండలాల్లో డిప్యూటీ తహసీల్దార్లకు బాధ్యతలు అప్పగించి రిలీవింగ్ అయి వారికి కేటాయించిన జిల్లాకు వెళ్లి రిపోర్టు చేయాలని స్పష్టం చేశారు.

వారం పాటు పలు ఎక్స్‌ప్రెస్‌ల రద్దు
- గోల్కొండ ఎక్స్‌ప్రెస్ కాజీపేట వరకే ప్రయాణం

అమరావతిని విస్మరించడం తగదు
- 1509వ రోజుకు చేరుకున్న రైతుల ఆందోళనలు

6 లో..

పోలీస్ కార్యాలయంలో ఎస్పీ పర్యటన

గుంటూరు, ఫిబ్రవరి 3: ఇటీవల ఎస్పీగా బాధ్యతలు స్వీక రించిన తుషార్‌డూడీ శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో పర్యటించారు. పోలీస్ కార్యాలయంలో ఉన్న వివిధ విభాగాలను పరిశీలించి అక్కడి పరిస్థితులను అంచనా వేశారు. పోలీస్ కార్యాలయంలోని గ్యాస్ గోడౌన్‌ను, చిల్డ్రన్స్ రీడింగ్ రూమ్, ఏఆర్ డ్యూటీ ఆఫీసర్‌రూమ్, కమ్యూనికేషన్స్ ప్రాంతం, మోటారువాహన విభాగం వంటి వాటిని పరిశీలించారు. అత్యవసర సమయంలో ఉపయోగించే పరికరాలకు సంబంధిం చిన, పోలీస్ గుడారాలను నిల్వ ఉంచే ప్రాంతాలను కూడా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డీసీఆర్‌బీ డీఎస్పీ శ్రీనివాస రావు, ఆర్ఐలు థామస్‌రెడ్డి, రమేష్‌కృష్ణన్, స్పెషల్ బ్రాంచ్ సీఐ వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.



కోర్టు కార్యాలయంలో జిల్లా జడ్జి పార్థసారథిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన తుషార్ డూడీ

రాత్రి 8 తర్వాతే మిర్చిని తీసుకురావాలి

యార్డు మార్కెటింగ్ జేడీ శ్రీనివాసరావు

గుంటూరు, ఫిబ్రవరి 3 (ఆంధ్రజ్యోతి): మిర్చియార్డుకు నిత్యం లక్షన్నర టిక్కీల వరకు అమ్మకానికి రైతులు తీసుకొస్తున్నందున యార్డులో ట్రాఫిక్ సమస్య ఉత్పన్నమౌతున్నదని మార్కెటింగ్ శాఖ జేడీ కాకుమాను శ్రీనివాసరావు తెలిపారు. ఈ దృష్ట్యా రైతులు ఆదివారం నుంచి ప్రతీ రోజు రాత్రి 8 నుంచి మరుసటి రోజు ఉదయం 6 గంటల మధ్యలోనే యార్డుకు సరుకు వచ్చేలా ప్రణాళిక రూపొందించుకుని సహకరించాలన్నారు. ఇలా చేస్తే కొనుగోళ్లు, అమ్మకాలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉంటుందన్నారు.

అమరావతిని విస్మరించడం తగదు

● 1509వ రోజుకు చేరుకున్న రైతుల ఆందోళనలు



వెంకటపాలెం రైతు ధర్నా శిబిరంలో బిల్డ్ అమరావతి అంటూ నినాదాలు చేసున్న మహిళలు

తుళ్లూరు ఫిబ్రవరి 3: విశాఖను రాజధాని చేసే సంగతి తరువాత.. ముందు రైల్వేజోన్ ఏర్పాటు చూడాలని అమరావతి రాజధానికి 33వేల ఎకరాలు త్యాగంచేసిన రైతులు పేర్కొన్నారు. విశాఖ ఉక్కును ప్రైవేటుపరం చేస్తుంటే సీఎం జగన్‌రెడ్డికి చలనం లేదన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడపించాల్సి ఉండగా అథోగతిపాలుజేశాడన్నారు. బిల్డ్ అమరావతి, సేవ్ ఆంధ్రప్రదేశ్ అంటూ రైతులు, రైతుకూలీలు చేస్తున్న ఆందోళనలు శనివారం నాటికి 1509వ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా రైతు ధర్నా శిబిరాల నుంచి వారు మాట్లాడుతూ రాష్ట్రానికి సంపదనిచ్చే అమరావతిని నిర్వీర్యం చేయటం పెద్ద తప్పిదమన్నారు. మూడు పంటలుపండే భూమిని రాజధాని కోసం ఇస్తే అడవిని చేశాడన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో దాదాపు 9వేల కోట్ల అమరావతి నిర్మాణ పనులు జరిగాయన్నారు. రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం తీర్పును గౌరవించి రాజధాని అమరావతి అభివృద్ధిని కొనసాగించాలన్నారు. అమరావతి వెలుగు కార్యక్ర మం కొనసాగింది. దీపాలు వెలగించి బిల్డ్ అమరావతి అంటూ నినాదాలు చేశారు. తుళ్లూరు, వెలగపూడి, మందడం, వెంకటపాలెం, నెక్కల్లు, అనంతవరం, ఉద్దండ్రాయునిపాలెం తదితర రాజధాని గ్రామాల్లో మూడు రాజధానులకు వ్యతిరేకంగా ఆందోళనలు, నిరసన దీక్షలు కొనసాగాయి.

మెగా డీఎస్సీ కాదు.. దగా డీఎస్సీ

● మాజీ ఎమ్మెల్యే యరపతినేని



పిడుగురాళ్ల, ఫిబ్రవరి 3: పాద యాత్ర సమయంలో అధికారం కోసం జగన్ నిరుద్యోగులకు ఆశలు కల్పించి అధికారంలోకి వచ్చాక నిరాశే మిగిల్చాడని గురజాల మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. పాదయాత్ర సమయంలో తాము అధికారంలోకి రాగానే 23 వేల ఖాళీలతో మెగా డీఎస్సీ వేస్తామని చెప్పిన జగన్ ఇప్పుడు ఐదేళ్లకు మాటమార్చి ఆరువేల పోస్టులతో డీఎస్సీ అంటూ హడావుడి చేయడం దగా అని అన్నారు. జనవరి 1వ తేదీన జాబ్ క్యాలెండర్ ఇస్తామని చెప్పి ఐదేళ్లలో ఎవరికి ఉద్యోగాలు ఇచ్చారో చెప్పాలన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో 50,892 ఉపాధ్యాయ పోస్టుల ఖాళీలను గుర్తించగా జగన్‌మాత్రం 6 వేల మందితోనే డీఎస్సీ అంటూ చేతులు దులుపుకొంటున్నారన్నారు. నిరుద్యోగుల ఆశలపై జగన్, మంత్రి బొత్స సత్యనారాయణ నీళ్ల చల్లారన్నారు. దేశవ్యాప్తంగా 11 శాతం నిరుద్యోగం ఉంటే జగన్ నిర్వాకం వల్ల రాష్ట్రంలో నిరుద్యోగ శాతం 24కు పెరిగిందన్నారు. రాష్ట్రాన్ని నిరుద్యోగాంధ్రప్రదేశ్‌గా, మద్యాంధ్రప్రదేశ్, గంజాయి ఆంధ్రప్రదేశ్‌గా మార్చిన ఘనత జగన్‌దేనన్నారు. ఉద్యోగాలు లేక 1,745 మంది యువత బలవన్మరణానికి పాల్పడ్డారన్నారు. ముఖ్యమంత్రి విద్యార్థులకు జగన్ మామ కాదు.. సైకో మామ అని, జనాలను తరలించేందుకు బస్సులు కావాలనే ఉద్దేశంతో పరీక్షలను కూడా వాయిదా వేశారంటే వైసీపీ నేతల పిచ్చి పరాకాష్టకు చేరిందన్నారు.

వైసీపీ నేతల కనుసన్నల్లో గంజాయి స్మగ్లింగ్

● టీడీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు జీవీ



నరసరావుపేట టౌన్, ఫిబ్రవరి 3: వైసీపీ నేతల కనుసన్నలలో గంజాయి స్మగ్లింగ్ విచ్చలవిడిగా జరుగుతోందని టీడీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు జీవీ ఆంజనేయులు శనివారం ఓ ప్రకటనలో ఆరోపించారు. ఇప్పటివరకు అధికార పార్టీ నాయకులు చేసే గంజాయి స్మగ్లింగ్‌లో కొందరు పోలీసులు కూడా భాగస్వామ్యం ఉండడం దారుణం అన్నారు. గంజాయి మాఫియాకి ఏపీ సర్కార్ పెద్దల అండదండలు ఉన్నాయని తెలిసిన పోలీసులు స్మగ్లర్లకు అనుకూలంగా మారడం దుర్మార్గమన్నారు. 22 కిలోల గంజాయితో కాకినాడ ఏపీ ఎస్పీ మూడవ బెటాలియన్ హెడ్ కానిస్టేబుల్ హైదరాబాద్ పోలీసులకు పట్టుపడటం పోలీసుల స్మగ్లింగ్ పాల్పడుతున్నారనటానికి నిదర్శనం అన్నారు. రాష్ట్రంలో గంజాయి స్మగ్లింగ్ డబ్బు మొత్తం తాడేపల్లి ప్యాలెస్‌కే తరలిపోతుందని ఆరోపించారు. టీడీపీ పాలనలో రాష్ట్రం పెట్టుబడులలో ప్రథమ స్థానంలో నిలిస్తే నేడు జగన్‌రెడ్డి పాలనలో గంజాయి స్మగ్లింగ్‌ల రాష్ట్రం ముందు వరుసల నిలవడం సిగ్గుచేటన్నారు. సంక్షేమం పేరుతో జగన్‌రెడ్డి ఒక చేత్తో రూపాయి ఇస్తూ మరో చేత్తో వంద రూపాయలు దోచుకుంటున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు.

ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేయాలి..

● లేదంటే జగన్మోహనరెడ్డికి గుణపాఠం తప్పదు

● పౌరహక్కుల సంఘం రాష్ట్ర కార్యదర్శి చిలుకా చంద్రశేఖర్



సమావేశంలో మాట్లాడుతున్న పౌరహక్కుల సంఘం రాష్ట్ర కార్యదర్శి చిలుకా చంద్రశేఖర్ తదితరులు

నరసరావుపేట టౌన్, ఫిబ్ర వరి 3: ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ 2023ను రద్దు చేయక పోతే జగన్మోహనరెడ్డి ప్రభు త్వానికి వచ్చే ఎన్నికల్లో గుణ పాఠం తప్పదని పౌరహక్కుల సంఘం రాష్ట్ర కార్యదర్శి చిలు కా చంద్రశేఖర్ అన్నారు. శని వారం పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేటలోని కోటప్ప కొండ రోడ్డులో ఉన్న సీపీఎం కార్యాలయంలో ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ 2023ను రద్దు చేయాలని రౌండ్‌టేబుల్ సమావేశం పీడీఎం ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ జగన్మోహనరెడ్డి రైతులను, ఆస్తులు గలవారి హక్కులను హరించి పెద్దపెద్ద కార్పొరేట్ శక్తులకు భూములను అప్పగించే దాంట్లో భాగమే ఈ చట్టం అన్నారు. ఈ చట్టాన్ని రద్దు చేయకపోతే రైతులు ఈప్రభుత్వానికి గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. పీడీఎం జిల్లా అధ్యక్షుడు షేక్ మస్తాన్‌వలి అధ్యక్షతన జరిగిన రౌండ్ టేబుల్ సమావేశం ప్రజా వ్యతిరేక భూమి హక్కు చట్టం ఏపీ ల్యాండ్ టైటిలింగు యాక్ట్ 2023 రద్దు చేయాలని తీర్మానించింది. కార్యక్రమంలో పీడీఎం రాష్ట్ర నాయకుడు వై.వెంకటేశ్వరరావు, జి.రామకృష్ణ, కులనిర్మూలన పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి కె.కృష్ణ, ఎంసీపీయు జిల్లా కార్యదర్శి రెడ్ బాష, రైతు సంఘం నాయకులు గోపాలరావు, కామినేని రామారావు, భారత బచావో జిల్లా అధ్యక్షుడు వి.కోటనాయక్, తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ ప్రయోగ పరీక్షల్లో నూతన మార్పులు

● ఆర్ఐవో జీకే జుబేర్



వర్కుషాపులో మాట్లాడుతున్న ఇంటర్ బోర్డు ఆర్ఐవో జుబేర్

గుంటూరు(విద్య), ఫిబ్రవరి 3: ఈ ఏడాది జరిగే ఇంటర్ ప్రయోగపరీక్షల్లో బోర్డు ప్రవేశపెట్టిన నూతన మార్పులపై ఇన్విజిలేటర్లకు అవగాహన ఉండాలని ఆర్ఐవో జీకే జుబేర్ పేర్కొన్నారు. శనివారం ఏసీ కళాశాల ఆడిటోరియంలో ఇంటర్ ప్రయోగ పరీక్షలపై సైన్స్ అధ్యాపకులకు నిర్వహించిన వర్కుషాపులో ఆయన మాట్లాడారు. ఈ ఏడాది ప్రయోగపరీక్షల్లో విద్యార్థులకు వచ్చిన మార్కులు ఆన్‌లైన్‌లోనే నమోదు చేయాల్సి ఉంటుందన్నారు. ఈనెల 5వ తేదీ నుంచి 20వరకు వృత్తివిద్యాకోర్సుల విద్యార్థులకు, 11నుంచి 20వ తేదీ వరకు జనరల్ విద్యార్థులకు ప్రయోగ పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డీఈసీ సభ్యులు జి.బాలమోహన్, బి.రవికుమార్, ఎల్.కోదండరామ్, ఎస్.రమేష్, సీహెచ్ ప్రకాశరావు పాల్గొన్నారు.

10లోగా పరీక్ష ఫీజు చెల్లించే అవకాశం..

ఇంటర్ పరీక్ష ఇంత వరకు చెల్లించని వారు ఈనెల 10లోగా చెల్లించే అవకాశం ఇంటర్ బోర్డు కల్పించినట్లు ఆర్ఐవో తెలిపారు. విద్యార్థులు తాము చదివిన కళాశాలలో సంప్రదించి ఫీజులు చెల్లించాలని సూచించారు.

అధికారుల తీరుతోనే పూజిత ఆత్మహత్య

● న్యాయం జరగాలంటూ రోడ్డెక్కిన ఉద్యోగులు



వేమూరులో పూజిత మృతికి నిరసనగా ర్యాలీ నిర్వహిస్తున్న ఉద్యోగ సంఘాల నేతలు, ఉద్యోగులు

వేమూరు, ఫిబ్రవరి 3: బాపట్ల జిల్లా వేమూరు మండలం చావలి గ్రామంలో ఆర్‌బీకేలో వీఏఏగా పనిచేస్తున్న బెల్లంకొండ పూజిత కేవలం ఉన్న తాధికారుల ఒత్తిళ్ళ వల్లనే ఆత్మహత్య చేసుకుందని సచివాలయ ఉద్యోగులు ఆరోపించారు. పూజితకు న్యాయం జరగాలంటూ సచివాలయాల ఉద్యోగులు, ఆర్‌బీకేల ఉద్యోగులు, ఏఈఓలు శనివారం సాయంత్రం వేమూరు లో నిరసనగా శాంతియుత ర్యాలీ నిర్వహించారు. కొవ్వొత్తులు, నల్లబ్యాడ్జీలు ధరించి ఉన్నతాధికారుల తీరు మార్చుకోవాలని, అధికార పార్టీ నాయకుల జులుం నశించాలంటూ నినాదాలు చేశారు. మండల వ్యవసాయశాఖ కార్యాలయం నుంచి బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ చేపట్టారు. అనంతరం వివిధ సంఘాల నాయకులు మాట్లాడుతూ ఎరువుల అమ్మకం విషయంలో అధికార పార్టీ నాయకులు బెదిరింపులు, తీసుకున్న ఎరువులకు డబ్బులు చెల్లించకపోవడం వల్ల పూజిత మనస్థాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడిందని పే ర్కొన్నారు. తమ విధుల్లో నాయకుల ప్రమేయం లే కుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పూజితకు న్యాయం జరగాలని ఆమె మృతికి కారకులైన అధికార పార్టీ రైతులు, అధికారులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని లేకుంటే పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో బాపట్ల జిల్లా వ్యవసాయ విస్తరణాధికారుల అధికారుల సంఘం నాయకులు సీహెచ్ సుధారతన్, ఎం.సురేష్, గోపియాదవ్, కె.శ్రీనివాస్, ఏ.మహేష్, సచివాలయ ఉద్యోగులు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జి.హరికృష్ణ, ఇతర సంఘాల నాయకులు, మండల పరిధిలోని ఉద్యోగులే కాకుండా ఇతర మండలాల పరిధిలోని ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

జార్ఖండ్‌పై భారీ ఆధిక్యంతో ఉత్తరాఖండ్ గెలుపు



నందిని కశ్యప్ (96 పరుగులు) | రాఘ్వి బిస్ట్ (98 పరుగులు) | నీలం భరద్వాజ్ (5 వికెట్లు)

మంగళగిరి సిటీ, ఫిబ్రవరి 3: బీసీసీఐ అండర్-23 మహిళల వన్డే టోర్నీలో భాగంగా మంగళగిరి ఏసీఏ అంతర్జాతీయ క్రికెట్ మైదానంలో శనివారం జరిగిన మ్యాచ్‌లో జార్ఖండ్ జట్టుపై ఉత్తరాఖండ్ 109 పరుగులు తేడాతో ఘనవిజయం సాధించింది. తొలుత టాస్ గెలిచిన జార్ఖండ్ ఫీల్డింగ్ ఎంచుకుంది. బ్యాటింగ్‌కు దిగిన ఉత్తరాఖండ్ జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 267 పరుగులు చేసింది. ఈ జట్టులో రాఘ్వి బిస్ట్ 98 పరుగులు, నందిని కశ్యప్ 96 పరుగులు చేశారు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన జార్ఖండ్ నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 158 పరుగులు మాత్రమే చేయగలిగింది. జార్ఖండ్ బ్యాటర్లు జయ 41, ఖుష్బు కుమారి 31 పరుగులు చేయగా, ఉత్తరాఖండ్ బౌలర్ నీలం భరద్వాజ్ 7 ఓవర్లలో 29 పరుగులిచ్చి 5 వికెట్లు సాధించింది. టోర్నీలో భాగంగా తదుపరి మ్యాచ్ ఈ నెల 5వ తేదీన ఉత్తరప్రదేశ్, విదర్భ జట్ల మధ్య మంగళగిరిలో జరుగనుంది.

ఎమ్మెల్యేలను కాదు.. సీఎంను మార్చాలి

● కన్నా లక్ష్మీనారాయణ

సత్తెనపల్లి, ఫిబ్రవరి 3: ఎమ్మెల్యేలను మార్చటం కాదని, ముఖ్యమంత్రిని మార్చాలని ప్రజలు నిర్ణయించారని సత్తెనపల్లి టీడీపీ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. అక్రమ సంపాదన కోసం జగన్‌మోహనరెడ్డి ఎంత నీచానికైనా తెగబడతాడని అతని పనులే చెపుతున్నాయన్నారు. జగన్ జైల్లో ఉండి బ్రిటీషు పాలన పట్ల అవగాహన పెంచుకొని అదే విధానాన్ని రాష్ట్రంలో అవలంబిస్తున్నాడన్నారు. తల్లికి, చెల్లికి న్యాయంచేయని జగన్ రాష్ట్రానికి ఏం న్యాయం చేస్తాడని ఆయన ప్రశ్నించారు. జగన్‌తో పాటు ఆయన అనుచరులు రాష్ట్రాన్ని దోచుకోవటం కోసం పోటీ పడుతున్నారన్నారు. ముఖ్యమంత్రి తన స్వార్థం కోసం రాష్ట్రాన్ని దోచుకుంటుంటే రాష్ట్రవ్యాప్తంగా వైసీపీ నాయకులు అదే బాటలో దోపిడీకి పాల్పడుతున్నారన్నారు. జగన్ ముఠాను ప్రజలు తిరస్కరించే సమయం ఆసన్నమైందన్నారు.

ఆదాయ పన్ను శాఖ అధికారుల తనిఖీలు

సత్తెనపల్లి, ఫిబ్రవరి 3: సత్తెనపల్లి మండలం అబ్బూరులో, సత్తెనపల్లి పట్టణంలో శనివారం ఆదాయ పన్ను శాఖ అధికారులు ఓ వ్యక్తికి సంబంధించిన గృహంలో, వారి బంధువుల గృహాల్లో తనిఖీలు చేశారు. గుంటూరులోని ఓ ప్రైవేట్ వైద్యశాలలో పీఆర్‌వోగా పనిచేస్తున్న గద్దె తులసీరామ్ ఆచూకీ కోసం వారు విచారణ చేశారు. వడ్డవల్లిలోని ఆయన గృహానికి వెళ్ళి వివరాలు సేకరించారు. ఆయన అందుబాటులో లేకపోవటంతో సోదరుడు రాఘవను అదుపులోకి తీసుకున్నారు. ఆయనను మండలంలోని అబ్బూరు గ్రామంలో ఉన్న తులసీరామ్ బంధువు ఇంటికి తీసుకువెళ్ళారు. అక్కడ తులసీరామ్‌కు సంబంధించిన రెండు సెల్‌ఫోన్లు, ఇతర వస్తువులను స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. స్థానిక పట్టణ పోలీసుస్టేషన్‌లో కూడా తులసీరామ్‌కు సంబంధించిన వివరాలను ఆదాయ పన్నుశాఖ అధికారులు సేకరించారు.

యువత ప్రయత్నిస్తే సుసాధ్యమే..

● సినీ నటుడు కిరణ్ అబ్బవరం, భారత మాజీ క్రికెటర్ ఎమ్మెస్కే ప్రసాద్

● విజ్ఞాన్‌లో వైభవంగా ముగిసిన మహోత్సవ్



ప్రసంగిస్తున్న ఎంఎస్‌కే ప్రసాద్, వేదికపై సినీ నటుడు కిరణ్ అబ్బవరం

గుంటూరు(విద్య), ఫిబ్రవరి 3: యువత అంకితభావంతో కృషిచేస్తే సాధ్యం కానిది ఏదీ లేదని వక్తలు ఉద్ఘాటించారు. చేబ్రోలు మండలం వడ్లమూడిలో విజ్ఞాన్ విశ్వవిద్యాలయంలో రెండురోజులుగా జరుగుతున్న విజ్ఞాన్‌మహోత్సవ్ శనివారం అట్టహాసంగా ముగిసింది. ముఖ్య అతిథులుగా హాజరైన సినీ హీరో కిరణ్ అబ్బవరం, భారత మాజీ క్రికెటర్ ఎమ్మెస్కే ప్రసాద్ తదితరులు మాట్లాడారు. తొలుత కిరణ్ అబ్బవరం మాట్లాడుతూ ఎప్పుడూ సానుకూల దృక్పథంతో ఆలోచించాలన్నారు. ఎమ్మెస్కే ప్రసాద్ మాట్లాడుతూ యువతకు జీవితంలో నిర్దిష్టమైన లక్ష్యం ఉండాలని, దాని సాధించేంతవరకు అవిశ్రాంతంగా కష్టపడాలని సూచించారు. సినీ కథారచయిత బుర్రా సాయిమాధవ్ ప్రసంగిస్తూ ప్రతి మనిషిలోనూ రైటర్, డైరక్టర్, యాక్టర్, డాక్టర్, పొలిటీషియన్, ఇంజినీర్ ఉంటారని... కాకపోతే మీలో ఎవరున్నారన్నది మీకే తెలియాలన్నారు..

విజ్ఞాన్ మహోత్సవ్ 2కే23 విజేతలు

జాతీయస్థాయి విజ్ఞాన్ మహోత్సవ్‌లో భాగంగా మొత్తం 75 ఈవెంట్లను నిర్వహించారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులకు సర్టిఫికెట్లు, మెమెంటోలు, రూ.15లక్షల విలువైన నగదు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పి.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

టీడీపీ కార్యకర్తకు చెందిన ఆటో దహనం

దాచేపల్లి, ఫిబ్రవరి3: టీడీపీ కార్యకర్త కు చెందిన ఆటో ఇంటిముందు నిలిపి వుంచగా తెల్లవారుజామున చూసేసరికి ఆటో దహనం కావడాన్ని గుర్తించారు. కేశానుపల్లి గ్రామానికి చెందిన షేక్ రఫీ ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నా డు. రోజువారి విధుల్లో భాగంగా ఆటోను రాత్రి 8 గంటల సమయంలో ఇంటి ముందు నిలిపాడు. తెల్లవారుజామున లేచి చూసేసరికి ఆటో పూర్తిగా మంట ల్లో కాలిపోయి వుండటాన్ని గుర్తించాడు. రఫీ టీడీపీ కార్యకర్తగా పనిచేస్తున్నాడు. ఈ ఘటన వ్యక్తిగత కారణమా, రాజకీయమా కోణంలో జరిగిందనేది నిర్ధారణ కాలేదు. పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయలేదని బాధితుడు రఫీ పేర్కొన్నారు.

బెట్టింగ్‌లకు యువకుడు బలి

● అడవిలో ఉరివేసుకున్న డిగ్రీ విద్యార్థి



రామావత్తు బాలస్వామి నాయక్ (ఫైల్)

ఈపూరు, ఫిబ్రవరి 3: మండలంలోని యర్రగుంటతండాకు చెందిన రామావత్తు బాలస్వామి నాయక్(20) అడవిలో చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. బాలస్వామి వినుకొండలోని ప్రైవేటు కళాశాలలో డిగ్రీ మూడో సంవత్సరం చదువుతున్నాడు. గతనెల 26వ తేదీన పొలంవెళ్ళిన బాలస్వామినాయక్ ఇంటికి వెళ్తున్నట్లు తండ్రి శ్రీరాములు నాయక్‌తో చెప్పి కన్పించకుండా పోయాడు. సాయంత్రం ఇంటికి రాకపోయేసరికి బంధువుల ఇళ్ళ వద్ద, కళాశాలలో, స్నేహితులను ఆరా తీయగా రాలేదని చెప్పారు. ఈ విషయమై పోలీసులకు ఫిర్యాదు చేశారు. అడవిలో వెతుకుతుండగా బాలస్వామి మృతదేహం చెట్టుకు వేలాడుతూ కనిపించింది. మృతదేహాన్ని పోలీసులు పోస్టుమార్టం కోసం వినుకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. బాలస్వామి ఆన్‌లైన్ బెట్టింగ్‌లు ఆడడం వలన అప్పులపాలైనట్లు బంధువులు తెలిపారు. బాలస్వామి కన్పించకుండాపోయిన తరువాత రెండు రోజులకు అప్పు చెల్లించాలని ఇంటికి కొందరు యువకులు వచ్చినట్లు తండ్రి తెలిపారు. మృతుని తల్లిదండ్రుల ఫిర్యాదుమేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మహమ్మద్ ఫిరోజ్ తెలిపారు.

కోడి కత్తి శ్రీను కేసులో న్యాయం చేయాలి

గుంటూరు, ఫిబ్రవరి 3: కోడి కత్తి శ్రీను కేసులో బాధిత కుటుంబానికి న్యాయంచేయాలని దళిత, మైనార్టీ హక్కుల పరిరక్షణసమితి నాయకులు విజయవాడలోని రాజ్‌భవన్‌లో గవర్నర్ అబ్దుల్‌నజీర్‌కు శనివారం వినతిపత్రం అందజేశారు. మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు గోళ్ళ అరుణ్‌కుమార్, ముస్లిం మైనార్టీ హక్కుల పరిరక్షణసమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఫరూక్‌షిబ్లీ, అడ్వకేట్ పాలేటి ఉమామహేశ్వరరావు, జనసేన నాయకుడు పోతిన మహేష్ పలువురు నాయకులు గవర్నర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. అరుణ్‌కుమార్ మాట్లాడుతూ గొడ్డలితో మాజీమంత్రి వివేకాను హత్య చేసినవారికి బెయిల్ వచ్చింది, దళిత డ్రైవర్ సుబ్రమణ్యంను హత్యచేసి డోర్ డెలివరీ చేసిన అనంత్‌బాబుకు బెయిల్ వచ్చింది.. కానీ చిన్నగాయం కేసులో జనపల్లి శ్రీనివాసరావుకు మాత్రం బెయిల్ రావటం లేదని అన్నారు. కోర్టుకు వచ్చి జగన్ ఎందుకు సాక్ష్యం చెప్పటంలేదని ప్రశ్నించారు. కోడి కత్తి శ్రీను కేసులో బాధితులకు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో సమత సైనిక్ దళ్ రాష్ట్ర కార్యదర్శి సురేంద్ర, ఆర్‌పీఐ నాయకుడు డాక్టర్ సుభాని, బాలకోటయ్య తదితరులున్నారు.



గవర్నర్ నజీర్‌కు వినతిపత్రం అందజేస్తున్న పలు సంఘాల నాయకులు

వారం పాటు పలు ఎక్స్‌ప్రెస్‌ల రద్దు

● గోల్కొండ ఎక్స్‌ప్రెస్ కాజీపేట వరకే ప్రయాణం

గుంటూరు, ఫిబ్రవరి 3(ఆంధ్రజ్యోతి): సనత్‌నగర్-మౌలాలి బైపాస్ లైన్ నాన్ ఇంటర్‌లాకింగ్ పనుల కారణంగా పలు రైళ్లను వారంపాటు రద్దు చేస్తు న్నట్లు దక్షిణమధ్య రైల్వే ప్రకటించింది. నెంబరు. గుంటూరు - సికింద్రాబాద్ - గుంటూరు ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్ వయా వరంగల్‌ని, గుంటూరు-వికార బాద్-గుంటూరు పల్నాడు ఎక్స్‌ప్రెస్‌ని కూడా 5వ తేదీ నుంచి 11వ తేదీ వరకు రద్దుచేసింది. నడికుడి - మిర్యాలగూడ రైలుని ఈ నెల 4 నుంచి 10వ తేదీ వరకు, కాచీగూడ-మిర్యాలగూడ-నడికుడి రైలుని ఈ నెల 3 నుంచి 9వ తేదీ వరకు, మిర్యాలగూడ - కాచీగూడ రైలుని ఈ నెల 4 నుంచి 10వ తేదీ వరకు రద్దు చేసింది. కాచీగూడ- రేపల్లె రైలుని ఈ నెల 4 నుంచి 10వ తేదీ వరకు, రేపల్లె - సికింద్రాబాద్ రైలుని ఈ నెల 5 నుంచి 11వ తేదీ వరకు రద్దు చేశామని పేర్కొన్నది. సికింద్రాబాద్ - రేపల్లె రైలుని ఈ నెల 5 నుంచి 11వ తేదీ వరకు, రేపల్లె - సికింద్రాబాద్ రైలుని ఈ నెల 4 నుంచి 10వ తేదీ మధ్యన రద్దు చేసింది. గుంటూరు - సికింద్రాబాద్ - గుంటూరు గోల్కొండ ఎక్స్‌ప్రెస్‌ని ఈ నెల 5నుంచి 11వ తేదీ మధ్యన కాజీపేట వరకే నడిపి వెనక్కు మళ్లించడం జరుగుతుందని తెలిపింది.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.33 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్	114, 122,133
చికెన్ విత్ స్కిన్	214.00
చికెన్ స్కిన్ లెస్	224.00

గుంటూరు సిటీ వార్తలు

◆ గుంటూరు తూర్పు ◆ పశ్చిమ

నిరుద్యోగ యువతను దగా చేస్తున్న జగన్‌రెడ్డి

● టీడీపీ పశ్చిమ నియోజకవర్గ ఇన్‌చార్జి కోవెలమూడి రవీంద్ర



గుంటూరు, ఫిబ్రవరి 3(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో 50,892 ఉపాధ్యాయ పోస్టులు ఖాళీలుంటే 6100 పోస్టులకే నోటిఫికేషన్‌ఇచ్చి సీఎం జగన్‌రెడ్డి నిరుద్యోగ యువతను దగా చేస్తున్నాడని టీడీపీ పశ్చిమ ఇన్‌చార్జి కోవెలమూడి రవీంద్ర(నాని) ఆరోపించారు. టీడీపీ గుంటూరు పశ్చిమ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. ఎన్నికలు సమీపిస్తున్న వేళ జగన్‌రెడ్డి డీఎస్సీ పేరుతో కొత్త డ్రామాకు తెరతీశారన్నారు. 2.32 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తానని ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీకి జగన్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. జగన్‌రెడ్డి రాష్ట్రాన్ని నిరుద్యోగాంధ్రప్రదేశ్‌గా మార్చారని మండిప డ్డారు. జగన్ మోసం కారణంగా రాష్ట్రంలో 1745 మంది యువత బలవ న్మరణం పాలయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల జీవితాలతో ఆడు కునే జగన్‌రెడ్డికి యువత తగిన బుద్ధి చెబుతుందని హెచ్చరించారు.

మెగా డీఎస్సీ ఎన్నికల కోసమే : బూర్ల రామాంజనేయులు

వైసీపీ ప్రకటించిన మెగా డీఎస్సీ నిరుద్యోగుల కోసం కాదని, వారి ఓట్ల కోసమేనని టీడీపీ ప్రత్తిపాడు నియోజకవర్గ ఇన్‌చార్జి బూర్ల రామాంజనే యులు అన్నారు. స్థానిక టీడీపీ జిల్లా కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో యాభై వేలకు పైగా ఉపాధ్యాయ పోస్టులు ఖాళీలు ఉంటే కేవలం 6100 పోస్టులు ప్రకటించడం సిగ్గుమాలిన చర్య అని అన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ- జనసేన కూటమి విజయం సాధిస్తుందని తెలిసే డీఎస్సీ పేర యువతను మభ్యపెట్టేందుకు వైసీపీ ప్రయత్నిస్తుందన్నారు. సమావేశంలో వేలూరి అంజయ్య పాల్గొన్నారు.

జగన్‌రెడ్డి.. జైలుకెళ్లడానికి సిద్ధమా !

● టీడీపీ తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జి మొహమ్మద్ నసీర్



బాబు హామీ పత్రాలు ఇస్తున్న నసీర్

గుంటూరు,ఫిబ్రవరి 3(ఆంధ్ర జ్యోతి): సీఎం జగన్‌రెడ్డి జైలుకు వెళ్లడానికి సిద్ధమా? అంటూ టీడీపీ తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జి మొహమ్మద్ నసీర్ ప్రశ్నించారు.గుంటూరు తూర్పు నియోజకవర్గం శారదాకాలనీలో శనివారం'భవిష్యత్తుకు గ్యారంటీ' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా నసీర్ మాట్లాడుతూ 32సీబీఐ, ఈడీ కేసులు ఎదుర్కొంటున్న జగన్‌రెడ్డి దోచుకో దోచుకో అనే పద్ధతిని అవలంబిస్తూ అరాచకపాలన సాగిస్తూ, రాష్ట్రాభివృద్ధిని నాశనం చేస్తున్నాడన్నాడని ఆరోపించారు. రాష్ట్ర అభివృద్ధి, యువత భవిష్యత్తు కోసం సైకో జగన్‌రెడ్డిని రానున్న ఎన్నికల్లో ఓడించి తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టీడీపీ నేతలు ముప్పవరపు భారతి, పోతురాజు సమత తదితరులు పాల్గొన్నారు

రాష్ట్ర భవిష్యత్తును నాశనం చేసిన జగన్‌రెడ్డి

● టీడీపీ నగర అధ్యక్షుడు డేగల ప్రభాకర్



గుంటూరు, ఫిబ్రవరి 3(ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భవిష్యత్తును జగన్ రెడ్డి సర్వనాశనం చేశాడని టీడీపీ గుంటూరు నగర అధ్యక్షుడు డేగల ప్రభాకర్ ఆరోపించారు. టీడీపీ నగర కార్యాలయంలో శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. జగన్‌రెడ్డి అరాచ కాలను ప్రజల గమనిస్తూనే ఉన్నారని, రానున్న ఎన్నికల్లో వైసీపీని బంగాళా ఖాతంలో కలిపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలలో ఏ ఒక్కటిని జగన్‌రెడ్డి నెరవేర్చలేదన్నారు. వైసీపీ పాలనలో బీసీ లపై దాడులు చేసి అక్రమ కేసులు బనాయించారని ఆరోపించారు. త్వరలో జరగనున్న ఎన్నికల్లో టీడీపీ- జనసేన ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని డేగల ప్రభాకర్ స్పష్టం చేశారు.

మెప్మా సిబ్బందికి పే స్కేల్ వర్తింపజేయాలి

గుంటూరుసిటీ, ఫిబ్రవరి 3: పట్టణ ప్రాంతాల్లో పేదరిక నిర్మూలన కోసం పనిచేస్తున్న మెప్మా సిబ్బందికి పే స్కేల్ వర్తింపజేయాలని ఏపీ మెప్మా ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్ సయ్యద్ అహ్మద్ డిమాండ్ చేశారు. శనివారం గుంటూరు నియోజకవర్గ తూర్పు ఎమ్మెల్యే మహమ్మద్ ముస్తఫాని కలసిన మెప్మా సిబ్బంది వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కన్వీనర్ సయ్యద్ అహ్మద్ మాట్లాడుతూ మెప్మా సిబ్బందిని కూడా క్రమబద్ధీకరించవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ వేగవంతం చేయాలి

● కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి
● డివిజన్, మండల స్థాయి అధికారులతో సమీక్ష



వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్

గుంటూరు, ఫిబ్రవరి 3 (ఆంధ్రజ్యోతి): నవరత్నాలు - పేదలందరికీ ఇళ్ల పథకం కింద లబ్ధిదారులకు మంజూరు చేసిన ఇంటి పట్టాల రిజిస్ట్రేషన్‌ను వేగవంతం చేయాలని కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం కలక్టరేట్ నుంచి ఆయన జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులతో ఇంటి పట్టాల రిజిస్ట్రేషన్, వైఎస్సార్ ఆరోగ్య శ్రీ కార్డుల పంపిణీ, కుల గణన అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ, వార్డు సచివాలయాల్లో జనవరి 27 నుంచి ప్రారంభమైన ఇంటి పట్టాల రిజిస్ట్రేషన్ ప్రక్రియను ఫిబ్రవరి 9నాటికి పూర్తి చేయాలన్నారు. జిల్లాలో 1,46,280 మంది లబ్దిదారులను మ్యాపింగ్ చేయాల్సి ఉండగా 1,36,044 మందిని చేశారని, ఇంకా 10,236 మందిని మ్యాపింగ్ చేయాల్సి ఉందన్నారు. వీఆర్‌వోలు ఆయా సచివాలయల్లో ప్రత్యక్షంగా విధుల్లోవుండేలా చూడాలన్నారు. బయోమెట్రిక్ ఆధారంగా రిజిస్ట్రేష న్లు చేపట్టాలని, సర్వే, ప్లాట్ నెంబర్లు, పేర్లు వివరాల నమోదులో తప్పులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అధికారులు ఆయా మండలాల్లో ప్రభుత్వం పంపిణీ చేసిన ఇళ్ల పట్టాల డేటా, లబ్ధిదారుల వివరాలు వారికి కేటాయించిన ప్లాట్లు తదితర అంశాలను పరిశీలించి రిజిస్ట్రేషన్ చేపట్టాలన్నారు. జిల్లా కేంద్రంలో సంయుక్త కలెక్టర్ నేతృత్వంలో కంట్రోల్‌రూమ్ ఏర్పాటుచేసి ఎప్పటి కప్పుడు సమీక్షించడం జరుగుతుందన్నారు. తాడేపల్లిలో పంపిణీ చేయవలసిన 3,777 వైఎస్సార్ ఆరోగ్య శ్రీ కార్డులను వెంటనే పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. వైద్య చికిత్సకు ఆరోగ్య శ్రీకార్డు ద్వారా అందించే నగదు పరిమితి రూ. 5 లక్షల నుంచి రూ.25 లక్షల వరకు పెంచిన విషయాన్ని ప్రజలకు తెలి యజేయలన్నారు. వైద్యకార్డులు పంపిణీ చేసేటప్పుడు ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు ఆరోగ్యశ్రీయాప్‌ను మొబైల్‌ఫోన్లలో డౌన్లోడ్‌చేయాలన్నారు. ఆయుష్మాన్ భారత్‌కార్డుల ఈకేవైసీ త్వరితగతిన పూర్తయ్యేలా చూడా లన్నారు. అనంతరం కులగణనపై సమీక్షించి సూచనలు అందజేశారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జేసీ రాజాకుమారి, తెనాలి సబ్‌కలెక్టర్ ప్రఖార్ జైన్, ఆర్‌డీవో శ్రీఖర్, ఎంపీడీవోలు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిష నర్లు, మండల ప్రత్యేకాధికారులు పాల్గొన్నారు.

ఎన్నికల వ్యవస్థను అపహాస్యం చేస్తున్న రజిని

● టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కనపర్తి శ్రీనివాసరావు



మాట్లాడుతున్న కనపర్తి శ్రీనివాసరావు

గుంటూరు, ఫిబ్రవరి 3 (ఆంధ్రజ్యోతి): మంత్రి విడుదల రజని చేతిలో ఎన్నికల వ్యవస్థ అపహాస్యం పాలవుతోందని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కనపర్తి శ్రీనివాసరావు విమర్శించారు. స్థానిక టీడీపీ జిల్లా కార్యా లయంలో టీడీపీ కార్పొరేటర్లతో కలిసి శనివారం ఆయన విలేకరుల సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా కనపర్తి మాట్లాడుతూ వ్యవస్థలను అడ్డం పెట్టుకొని ఎలాగైనా గెలవాలని మంత్రి విడదల రజిని అడ్డగోలుగా వ్యవహరిస్తు న్నారని ధ్వజమెత్తారు. పశ్చిమ నియోజకవర్గం పరిధిలో తనకు అనుకూలమైన పోలీసు అధికారు లను నియ మించుకోవటమే కాక సచివాలయ వలంటీర్లకు సొంత ఫార్మేట్ ఇచ్చి, ఓటరు కులం, ఫోన్ నంబర్, ఏ పార్టీ సానుభూతిపరుడు, ఉద్యోగి అయితే ఏశాఖకు చెందినవారు అన్న పూర్తి వివరా లు సేకరించాలని మౌఖిక ఆదేశాలిచ్చిందని ఆరోపిం చారు. ఇంటిపేర్లతో సామాజిక వర్గాన్ని ఊహించు కొని ఆ ఓట్లను చెట్టుకొకటి పుట్టకొకటిగా మార్చా రని, కొత్త ఓటరు జాబితా అంతా తప్పులతడకగా ఉందని ఆరోపించారు. మహిళని ట్రాన్స్‌జండర్‌గా చూపించిన ఘనత గుంటూరు మునిసిపల్ కార్పొరే షన్‌కే దక్కిందని మండిపడ్డారు. తప్పుడు చిరునా మాతో ఫారం 8 దాఖలు చేసిన మంత్రిపై కేసు విచారణ జరిపి వారం రోజులవుతున్నా ఇంతవరకు ఆర్డర్సు పంపకుండా ఎన్నికల ఆర్వోపై తీవ్రంగా ఒత్తిడి తెస్తుందన్నారు. సమావేశంలో కార్పొరేటర్ కొమ్మినేని కోటేశ్వరరావు, డివిజన్ అధ్యక్షుడు పఠాన్ అస్మతుల్లా పాల్గొన్నారు.

డాక్టర్ ఉమాశంకర్‌కు ఐఎస్ఏఆర్ అప్రిషియేషన్ అవార్డు

గుంటూరు (మెడికల్) ఫిబ్రవరి 3: నగరానికి చెందిన ప్రముఖ ఐవీఎఫ్ స్పెషలిస్ట్ డాక్టర్ శనక్కాయల ఉమాశంకర్‌కు ప్రతిష్టాత్మకమైన ఐఎస్ఏఆర్ అప్రిషియేషన్ అవార్డు-2024 లభించింది. భువనేశ్వర్‌లో జరు గుతున్న ఇండియన్ సొసైటీ ఆఫ్ అసిస్టెడ్ రిప్రొడక్షన్ (ఐఎస్ఏఆర్) 2024 సదస్సులో సంఘం జాతీయ అ ధ్యక్షుడు డాక్టర్ నందిత పలిషిత్కర్, కార్యదర్శి డాక్టర్ సుజాతకర్‌లు గురువారం అవార్డును డాక్టర్ ఉమాశం కర్‌కు ప్రదానం చేశారు. గుంటూరు కేంద్రంగా గడిచిన 15 ఏళ్లుగా ఆయన అందించిన సంతాన సాఫల్యత చికిత్సలు, ఉచిత వైద్య శిబిరాలు, అవగాహన కార్యక్రమాల నిర్వహణ వంటి విషయాలను ప్రాతిపదికగా తీసుకొని డాక్కటర్ ఉమాశంకర్‌ను ఈ అవార్డుకు ఎంపిక చేశారు. 74 ఏళ్ల మంగాయమ్మ అనే వృ ద్ధురాలికి ఐవీఎఫ్ పద్ధతిలో సంతానం ప్రసాదిం చడంతో ఐదేళ్ల కిందట జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో డాక్టర్ శనక్కాయల ఉమాశంకర్ పేరు మారుమోగింది. ప్రపంచంలో అత్యంత పెద్ద వ యస్సులో పిల్లలను కన్న తల్లిగా మంగాయమ్మ పేరు వైద్యచరిత్రలో నిలిచిపోయింది.



నందిత నుంచి అవార్డు అందుకుంటున్న డాక్టర్ ఉమాశంకర్

కేఎల్పీలో ముగిసిన స్పెల్‌బీ పోటీలు

గుంటూరు(విద్య),ఫిబ్రవరి 3: స్థానిక రింగురోడ్డులోని కేఎల్పీ స్కూల్లో నిర్వహించిన జిల్లా స్థాయి స్పెల్‌బీ పోటీలు శనివారం ముగిశాయి. పోటీల్లో 32 పాఠశాలలు పాల్గొన్నాయని, ఆరు జట్లు తుది పోటీల్లో పాల్గొన్నాయని పాఠశాల కార్యదర్శి డాక్టర్ కొండబోలు కృష్ణప్రసాద్ తెలిపారు. ఆంగ్లభాషలో నైపుణ్యాలు పెంపుకోసం ఈ పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. న్యాయ నిర్ణేతగా ఆర్వీఆర్‌జేసీ కళాశాల అధ్యాపకురాలు డాక్టర్ రజని వ్యవహారిం చారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. డాక్టర్ కేఎల్పీ, భాష్యం ఐఐటీ, సెయింట్ జాన్స్ ఇంగ్లీషు మీడియం స్కూళ్లు తొలి ముడుస్థానాల్లో నిలిచాయని కొండబోలు కృష్ణప్రసాద్ తెలిపారు.



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న డాక్టర్ కృష్ణప్రసాద్ తదితరులు







ప్రతి నెలా మా సంస్థ నుంచి ఒక సినిమా

టీజీ విశ్వప్రసాద్




రవితేజ హీరోగా కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో రూపొందిన 'ఈగల్' చిత్రం ఈ నెల 9న విడుదల కానుంది. ఈ నేపథ్యంలో చిత్ర నిర్మాత టీజీ విశ్వప్రసాద్ సినిమా విశేషాలను మీడియాకు వెల్లడించారు.

● మేం నిర్మించిన 'ధమాకా' మాస్ ఎంటర్‌టైనర్ అయితే, 'ఈగల్' స్టయిలిష్ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్. కంటెంట్ అద్భుతంగా ఉంటుంది. ఆడియన్స్‌ను అలరించే అంశాలు ఎన్నో ఉన్నాయి. రవితేజ చాలా కొత్తగా కనిపిస్తారు.

● ఈ సినిమాను జనవరిలో విడుదల చేయాలనుకున్నాం. కానీ పరిశ్రమ మేలుని దృష్టిలో పెట్టుకుని ఫిబ్రవరికి వెళ్లాం. ట్రేడ్ విషయానికి వస్తే అప్పుడు మేం సెకండ్ బెస్ట్. ఇప్పుడు నంబర్ వన్. మిగతా చిత్రాలు రీచ్ దేనికదే. ఈ ఏడాది మా సంస్థ నుంచి కనీసం 15 సినిమాలు విడుదలవుతాయి. అవి పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉన్నాయి. ప్రొడక్షన్‌లో దాదాపు 6 చిత్రాలు ఉన్నాయి. అలాగే దాదాపు నాలుగు సినిమాలు అమెరికాలో చేస్తున్నాం. ప్రతి నెలా మా సంస్థ నుంచి ఒక చిత్రం విడుదల కానుంది. ఈ ఏడాది 50 చిత్రాల మైలు రాయిని అందుకుంటామని భావిస్తున్నాం.

ఆపరేషన్ తేదీ మళ్లీ మారింది



వరుణ్ తేజ్ నటించిన తొలి హిందీ చిత్రం 'ఆపరేషన్ వాలెంటైన్' విడుదల తేదీ మళ్లీ మారింది. వైమానిక దళ వీరుల అలుపెరుగని పోరాటాన్నీ, దేశాన్ని రక్షించడంలో వారు ఎదుర్కొంటున్న సవాళ్లను అద్భుతంగా ఆవిష్కరించే ఈ చిత్రాన్ని మొదట గత ఏడాది డిసెంబర్ 8న విడుదల చేయాలనుకున్నారు. అ తర్వాత వాయిదా వేశారు. మళ్లీ ఫిబ్రవరి 16న విడుదల చేస్తున్నట్లు ప్రకటించారు. ఆ డేట్ కూడా మారింది. మార్చి ఒకటిన ఈ చిత్రం విడుదల కానుందని తాజాగా వెల్లడించారు. తెలుగు, హిందీ భాషల్లో రూపుదిద్దుకొన్న ఈ చిత్రంలో మానుషి చిల్లర్ రాడార్ ఆఫీసర్‌గా నటించారు. శక్తి ప్రతాప్ సింగ్ హుడా దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని సోనీ పిక్చర్స్, రినైసన్స్ పిక్చర్స్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి.

మంచి కంటెంట్‌తో...



చైతన్యా రావు, భూమి షెట్టి జంటగా నటించిన చిత్రం 'షరతులు వర్తిస్తాయి'. కుమారస్వామి దర్శకత్వంలో నాగార్జున సామల, శ్రీష్ కుమార్, డాక్టర్ కృష్ణకాంత్ చిత్రజల్లు నిర్మించిన ఈ చిత్రం అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని విడుదలకు సిద్ధమైంది. ఈ సినిమా టీజర్‌ను శనివారం జరిగిన కార్యక్రమంలో దిల్ రాజు విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ 'ఒక మంచి కాన్సెప్ట్ తీసుకుని 'షరతులు వర్తిస్తాయి' చిత్రాన్ని నిర్మించారు. సాంగ్, టీజర్ చూశాను. బాగున్నాయి. ఇదొక మంచి సినిమా అవుతుందని ఆశిస్తున్నా' అన్నారు. దర్శకుడు కుమారస్వామి మాట్లాడుతూ 'ప్రేక్షకులకు చిన్న సినిమా, పెద్ద సినిమా అనే తేడా ఉండదు. మంచి కంటెంట్ ఉంటే తప్పకుండా చూస్తారు. మా సినిమాలో అది ఉంది. ప్రేక్షకులు తప్పకుండా ఆదరిస్తారని నమ్ముతున్నాం' అన్నారు. 'నేను కరీంనగర్ వాసిని. పరిశ్రమలో నటుడిగా ఎదిగి మళ్లీ కరీంనగర్ వెళ్లి షూటింగ్ చేయడం ఓ అఛీవ్‌మెంట్‌గా ఉంది' అన్నారు చైతన్యారావు.

లక్కీ భాస్కర్ కథ ఏమిటి?



తెలుగులోనూ అభిమానుల్ని సంపాదించుకొన్న మలయాళ నటుడు దుల్కర్ సల్మాన్. తన తాజా చిత్రం 'లక్కీ భాస్కర్' కోసం సితార ఎంటర్‌టైన్‌మెంట్స్‌తో చేతులు కలిపారు. వెంకీ అట్లూరి ఈ చిత్రానికి దర్శకుడు. దుల్కర్ తన పన్నెండేళ్ల నట జీవితాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా 'లక్కీ భాస్కర్' చిత్రం ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. మగధ బ్యాంకులో క్యాషియర్‌గా పని చేస్తున్న లుక్‌లో దుల్కర్ కనిపించారు. 80ల కాలం నాటి బొంబాయి నేపథ్యంలో ఈ సినిమా తెరకెక్కుతోందని మేకర్స్ తెలిపారు. ఈ చిత్రం షూటింగ్ శరవేగంతో జరుగుతోంది. ప్రేక్షకుల అంచనాలకు ఏ మాత్రం తగ్గకుండా అద్భుతమైన చిత్రాన్ని అందించడం కోసం దర్శకనిర్మాతలు కృషి చేస్తున్నారు. మీనాక్షి చౌదరి కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రాన్ని తెలుగు, మలయాళ, తమిళ, హిందీ భాషల్లో విడుదల చేయడానికి నిర్మాతలు సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ప్లాన్ చేస్తున్నారు.

ప్రేక్షకులకు ముఖ్య గమనిక



విరాన్ ముత్తంశెట్టి హీరోగా పరిచయమవుతున్న చిత్రం 'ముఖ్య గమనిక'. సినిమాటోగ్రాఫర్ వేణు మురళీధర్ దర్శకుడిగా పరిచయమవుతున్నారు. లావణ్య కథానాయిక. ఈ చిత్రం ట్రైలర్‌ను నిర్మాత బన్నీవాసు విడుదల చేసి సినిమా ఘన విజయం సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ 'హీరో పాత్రలో విరాన్ అద్భుతంగా నటించాడు. పాటలకు ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన వస్తోంది' అన్నారు. నిర్మాతలు రాజశేఖర్, సాయికృష్ణ మాట్లాడుతూ 'వేణు అద్భుతమైన విజువల్స్ ఇచ్చారు. కిరణ్ నేపథ్య సంగీతం ఆకట్టుకుంటుంది' అని చెప్పారు.

హనీమూన్ ప్రేమగీతం



చైతన్యరావు, హెబ్బాపటేల్ జంటగా నటించిన చిత్రం 'హనీమూన్ ఎక్స్‌ప్రెస్'. తనికెళ్ల భరణి, సుహాసినీ కీలకపాత్రలు పోషించారు. బాల రాజశేఖరుని దర్శకత్వంలో కేకేఆర్, బాలరాజ్ నిర్మించారు. సంగీత దర్శకడు కల్యాణి మాలిక్ స్వరపరచిన హృద్యమైన ప్రేమగీతాన్ని శనివారం రచయిత విజయేంద్రప్రసాద్ చేతుల మీదుగా విడుదల చేసింది. ఈ గీతాన్ని అనురాగ్ కులకర్ణి ఆలపించారు.

హనుమాన్ బాటలో ఆదిపర్వం



మంచు లక్ష్మి ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రం 'ఆదిపర్వం'. సంజీవ్ మేగోటి దర్శకత్వంలో ఎంఎస్‌కే నిర్మిస్తున్నారు. 1970 నేపథ్యంలో సాగే పీరియాడిక్ డ్రామా ఇది. "అమ్మోరు, అరుంధతి' చిత్రాల తరహాలోనే ఆదిపర్వం లోనూ గ్రాఫిక్స్ హైలెట్‌గా నిలుస్తాయని, 'హనుమాన్' చిత్రం లానే 'ఆదిపర్వం' కూడా ఘన విజయం సాధిస్తుందనే నమ్మకం ఉందని దర్శకుడు తెలిపారు. ఈ చిత్రంలో నాగులాపురం నాగమ్మ పాత్రలో మంచు లక్ష్మి నట విశ్వరూపం చూడొచ్చని నిర్మాత చెప్పారు.

దిక్సూచి DIKSUCHI

ఎన్ఐఎస్ఎంలో పీజీ ప్రోగ్రామ్



ముంబైలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సెక్యూరిటీస్ మార్కెట్స్(ఎన్ఐఎస్ఎం)- 'పోస్ట్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్ ఇన్ సెక్యూరిటీస్ మార్కెట్స్'లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది. ఇది వీకెండ్ ప్రోగ్రామ్. దీని వ్యవధి 15 నెలలు. ఈ ప్రోగ్రామ్‌లో పోర్ట్‌ఫోలియో మేనేజ్‌మెంట్, ఇన్వెస్ట్‌మెంట్ అడ్వైజరీ, రీసెర్చ్ అనాలిసిస్ అనే మూడు స్పెషలైజేషన్‌లు ఉన్నాయి. వర్కింగ్ ప్రొఫెషనల్స్‌కు ఈ ప్రోగ్రామ్ అనువుగా ఉంటుంది.

అర్హత-ఎంపిక: ఏదేని డిగ్రీ ఉత్తీర్ణులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలి. డిగ్రీ సర్టిఫికెట్, మార్కుల పత్రాలు దరఖాస్తుకు జతచేయాలి. ఇంగ్లీష్‌లో వెర్బల్, రిటెన్ కమ్యూనికేషన్ స్కిల్స్ ఉండాలి. వయోపరిమితి నిబంధనలు లేవు. అకడమిక్ ప్రతిభ, ఆన్‌లైన్ పర్సనల్ ఇంటర్వ్యూల ద్వారా అభ్యర్థులను ఎంపిక చేస్తారు.

ముఖ్య సమాచారం

- **దరఖాస్తు ఫీజు:** రూ.500
- **దరఖాస్తుకు చివరి తేదీ:** మార్చి 28
- **వెబ్‌సైట్:** www.nism.ac.in

ఐఐటీ గాంధీనగర్‌లో పీహెచ్‌డీ

గాంధీనగర్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఐఐటీ)- పీహెచ్‌డీ ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది. రాత పరీక్ష, ఇంటర్వ్యూల ద్వారా అభ్యర్థులను ఎంపిక చేస్తారు.

విభాగాలు: బయలాజికల్ సైన్సెస్ అండ్ ఇంజనీరింగ్, కెమికల్ ఇంజనీరింగ్, కెమిస్ట్రీ, సివిల్ ఇంజనీరింగ్, కాగ్నిటివ్ అండ్ బ్రెయిన్ సైన్సెస్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్-ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, ఎర్త్ సైన్సెస్-ఎర్త్ సిస్టమ్స్ సైన్స్ అండ్ ఆర్కియలాజికల్ సైన్సెస్, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్, హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్-సొసైటీ అండ్ కల్చర్, మెటీరియల్స్ ఇంజనీరింగ్, మేథమెటిక్స్, మెకానికల్ ఇంజనీరింగ్, ఫిజిక్స్.

అర్హత: గుర్తింపు పొందిన కళాశాల నుంచి సంబంధిత విభాగంలో కనీసం 55 శాతం మార్కులతో ఎంఏ/ఎమ్మెస్సీ/బీటెక్/ఎంటెక్/బీఎస్(ఐసర్/ఐఐఎస్సీ)/బీఎస్-ఎంఎస్(ఐసర్)ఉత్తీర్ణులై ఉండాలి. నెట్/గేట్ అర్హత ఉన్నవారికి; సీఎఫ్‌టీఐ సంస్థల నుంచి కనీసం 8 సీజీపీఏతో బీఈ/బీటెక్ ఉత్తీర్ణులకు; ఐఐటీలు, ఐసర్లు, ఐఐఎస్సీ నుంచి 8 సీజీపీఏతో పీజీ/ఎంఎస్ పూర్తిచేసినవారికి సంస్థ ఫెలోషిప్ ఇస్తుంది.

ముఖ్య సమాచారం

- **దరఖాస్తు ఫీజు:** జనరల్ అభ్యర్థులకు రూ.300; దివ్యాంగులు, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు రూ.150
- **దరఖాస్తుకు చివరి తేదీ:** మార్చి 20
- **వెబ్‌సైట్:** iitgn.ac.in

అప్లయిడ్ స్టాటిస్టిక్స్‌లో పీజీ డిప్లొమా

కోల్‌కతాలోని ఇండియన్ స్టాటిస్టికల్ ఇన్‌స్టిట్యూట్(ఐఎస్ఐ)- పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా ఇన్ అప్లయిడ్ స్టాటిస్టిక్స్ ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది. ఇది ఏడాది వ్యవధి గల ఆన్‌లైన్ ప్రోగ్రామ్. ఇందులో రెండు సెమిస్టర్లు ఉంటాయి. గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి ఏదేని డిగ్రీ ఉత్తీర్ణులు దరఖాస్తు చేసుకోవచ్చు. హైస్కూల్ స్థాయి మేథమెటిక్స్‌లో ప్రావీణ్యం ఉండాలి. అకడమిక్ మెరిట్, అసెస్‌మెంట్ టెస్ట్ ఆధారంగా అడ్మిషన్స్ ఇస్తారు.

ప్రోగ్రామ్ వివరాలు

- మొదటి సెమిస్టర్‌లో బేసిక్ స్టాటిస్టిక్స్, బేసిక్ ప్రాబబిలిటీ, స్టాటిస్టికల్ మెథడ్స్, సర్వే శాంపిలింగ్, ఇంట్రడక్షన్ టు అఫీషియల్ స్టాటిస్టికల్ సిస్టమ్, స్టాటిస్టిక్స్ అండ్ ఎకానమీ కోర్సులు ఉంటాయి.
- రెండో సెమిస్టర్‌లో అఫీషియల్ స్టాటిస్టిక్స్, డేటా సైన్స్ స్పెషలైజేషన్‌లు ఎంచుకోవాలి.
- ప్రోగ్రామ్‌లో భాగంగా లెక్చర్లు, క్విజ్‌లు, అసైన్‌మెంట్లు, ఇంటరాక్షన్ సెషన్స్, కెరీర్ వర్క్‌షాప్‌లు, మెంటార్‌షిప్ సెషన్స్ ఉంటాయి.
- **దరఖాస్తు సబ్మిషన్‌కు చివరి తేదీ:** ఫిబ్రవరి 18
- **అసెస్‌మెంట్ టెస్ట్ తేదీ:** ఫిబ్రవరి 25
- **వెబ్‌సైట్:** www.isical.ac.in

నిమ్‌హాన్స్‌లో సర్టిఫికెట్ కోర్సు



బెంగళూరులోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెంటల్ హెల్త్ అండ్ న్యూరో సైన్సెస్(నిమ్‌హాన్స్)- 'బేసిక్స్ ఆఫ్ యోగ థెరపీ ఫర్ మెంటల్ హెల్త్ ప్రొఫెషనల్స్' కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది. ఇది సర్టిఫికెట్ కోర్సు. ఇందులో 100 సీట్లు ఉన్నాయి. అకడమిక్ మెరిట్, అనుభవం ఆధారంగా అడ్మిషన్స్ ఇస్తారు. కోర్సు వ్యవధి ఒక నెల. రోజుకి రెండు గంటలు చొప్పున వారానికి అయిదు రోజులు ఆన్‌లైన్ ట్రెయినింగ్ ఉంటుంది. సోమవారం నుంచి శుక్రవారం వరకు ప్రతిరోజూ సాయంత్రం నాలుగుంబావు నుంచి ఆరుంబావు వరకు ట్రెయినింగ్ సెషన్స్ నిర్వహిస్తారు. కోర్సు చివరలో ఒక రోజు ఆఫ్‌లైన్ వర్క్‌షాప్ నిర్వహిస్తారు.

అర్హత: గుర్తింపు పొందిన కళాశాల నుంచి ఎంబీబీఎస్/బీఏఎంఎస్/బీహెచ్ఎంఎస్/బీఎన్‌వైఎస్/బీయూఎంఎస్/బీఎస్ఎంఎస్ ఉత్తీర్ణతతోపాటు మెంటల్ హెల్త్ క్లినికల్ సర్వీసెస్ విభాగాల్లో పని చేస్తున్నవారు అప్లయ్ చేసుకోవచ్చు. (పీహెచ్‌డీ/ఎమ్మెస్సీ/ఎంఫిల్)(సైకియాట్రీ/క్లినికల్ సైకాలజీ/సైకియాట్రిక్ సోషల్ వర్క్/సోషల్ వర్క్/సైకియాట్రిక్ నర్సింగ్) ఉత్తీర్ణులు; కేంద్ర/రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు సహా ఆర్మ్‌డ్ ఫోర్సెస్, ఎన్‌జీఓ సంస్థలు స్పాన్సర్ చేసిన అభ్యర్థులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.

- **దరఖాస్తుకు చివరి తేదీ:** ఫిబ్రవరి 24
- **ప్రోగ్రామ్ ప్రారంభం:** మార్చి 1 నుంచి
- **ఈ-మెయిల్:** yogaforstress.nimhans@gmail.com
- **వెబ్‌సైట్:** nimhans.ac.in

'దిక్సూచి' వెబ్ పేజీలో..
సమాచారం కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.
లేదా ఈ కింది యూఆర్ఎల్
https://ejyothy.com/GUALukCలో చదవండి.


స్వామివార్ల కల్యాణ మంగళసూత్రాన్ని చూపుతున్న అర్చకులు

కమనీయం.. రమణీయం శ్రీవారి కళ్యాణం

తెనాలి అర్బన్, ఫిబ్రవరి 3: శ్రీవేంకటేశ్వరుని కళ్యాణ మహోత్సవం కన్నుల పండువగా నిర్వహించారు. తెనాలి కొత్తపేటలోని తాలూకా జూనియర్ కళాశాల ఆవరణలో జరుగుతున్న శ్రీవేంకటేశ్వర సప్తాహ వైభవోత్సవాలలో శనివారం ఉదయం శ్రీవారి మూలమూర్తికి విశేష అభిషేకాలు చేశారు. వేకువ జామున సుప్రభాత సేవ, తోమాల సేవ, కొలువు అర్చన, హారతి, బాల భోగం, దివ్య ప్రబంధం, హోమాలు నిర్వహించారు. రాత్రి శ్రీపద్మావతి సమేత శ్రీనివాసునికి కళ్యాణం జరిపించారు. కమనీయంగా కడు రమణీయంగా జరిగిన కళ్యాణాన్ని భారీ సంఖ్యలో హాజరైన భక్తులు భక్తి ప్రపత్తులతో తిలకించారు. శ్రీసాలి గ్రామ మఠం ఆధ్వర్యంలో బాలస్వామిజి ప్రత్యేక పూజలు జరిపారు. భువనేశ్వరి పీఠం అధినేత రామానంద భారతి స్వామి శ్రీనివాసుని వైభవాన్ని వివరించారు. శ్రీశైల క్షేత్ర వాసవి సత్ర సముదాయం అధ్యక్షుడు దేవకి వెంకటేశ్వర్లు, వెంకటేశ్వర యోగా సేవా కేంద్రం యోగాచార్యులు వెంకటేశ్వర యోగి గురూజీ భక్తులను ఉద్దేశించి ప్రసంగించారు. ట్రస్ట్ ఛైర్మన్ నంబూరి వెంకట కృష్ణమూర్తి, కార్యదర్శి వుప్పల నాగేశ్వరరావు, సంయుక్త కార్యదర్శి ముద్దాభక్తుని రమణయ్య, గోపు రామకృష్ణ, కౌన్సిలర్ సాయిహరే రామ్, జయలక్ష్మి, మాతృమండలి సభ్యులు పర్యవేక్షించారు.


జొన్నలో ఏర్పడిన కత్తెర పురుగును పరిశీలిస్తున్న ఏవో వెంకట్రావు

రసాయనిక ఎరువుల వాడకం తగ్గించాలి

● మండల వ్యవసాయాధికారి వెంకట్రావు

కొల్లిపర, ఫిబ్రవరి 3 : రబీలో రసాయనిక ఎరువుల వాడకం తగ్గించాలని మండల వ్యవసాయాధికారి వెంకట్రావు రైతులకు సూచించారు. శనివారం మండల పరిధిలోని చివలూరు, కొల్లిపర బొమ్మువానిపాలెం గ్రామాల్లో మండల వ్యవసాయాధికారి వెంకట్రావు, వ్యవసాయ విస్తరణాధికారులతో కలిసి జొన్న, మొక్క జొన్న పైర్లను పరిశీలించి రైతులకు తగిన సూచనలు సలహాలు ఇచ్చారు. మొక్కజొన్న, జొన్నలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు. ఎరువులు వేయవలసిన పద్ధతి గురించి రైతులకు తెలియజేశారు. ఈ సందర్భంగా వెంకట్రావు మాట్లాడుతూ.. యూరియాను ఎక్కువగా వాడటం వలన దిగుబడులు తగ్గే అవకాశం ఉందన్నారు. ఎరువులను మోతాదు మించి వేయడం వలన భూమి కూడా దెబ్బతింటుందని తెలిపారు. నీటి తడులు విషయంలోనూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కత్తెర పురుగు ఏర్పడితే వ్యవసాయాధికారుల సలహాలు, సూచనలు తీసుకుని నివారణకు మందులు పిచికారీ చేయాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి రాజేంద్ర, రాజేష్, రైతులు పాల్గొన్నారు.

'పల్లెకు పోదాం ఛలో'ను జయప్రదం చేయాలి

పొన్నూరుటౌన్, ఫిబ్రవరి3: 'పల్లెకు పోదాం ఛలో' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్ని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యాక్షుడు వీ.పాండురంగ విటల్ విజ్ఞప్తి చేసారు. శనివారం పట్టణంలో బీజేపీ కార్యకర్తల సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన పాండురంగ విటల్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరంద్ర మోదీ ఆదేశాలతో ఈనెల 9,10,11 తేదీలలో పల్లెకు పోదాం ఛలో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి బీజేపీ కార్యకర్త కార్యక్రమంలో పాల్గొన్ని విజయవంతం చేయాల్సిందిగా విజ్ఞప్తి చేసారు. గ్రామాలకు వెళ్లి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలన్ని సూచించారు. కేంద్ర ప్రాయోజిక కార్యక్రమాలను ప్రజలకు తెలియజేయాలన్ని తెలిపారు. సమావేశంలో పట్టణ అధ్యక్షుడు గోవాడ వెంకట కృష్ణారావు, జిల్లా ఉపాధ్యాక్షుడు కలపాల శ్రీనివాసరావు, రాష్ట్రకౌన్సిల్ సభ్యుడు బట్టిప్రోలు రామకృష్ణ, రామిశెట్టి గోపి, చిలకపాటి లక్ష్మణ్ రామాచార్యులు, మహిళా అధ్యక్షురాలు కలపాల విజయలక్ష్మీ, మొగిలిపువ్వ సాంబశివరావు, పరాశరం రంగవల్లీ, తోట జనార్ధన రావు, ఆరె వెంకట్రావు, దాసరి రమేష్ పూల సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.


మురుగు నీటి ప్లాంట్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే శివకుమార్

తెనాలిని ఆరోగ్య పట్టణంగా తీర్చిదిద్దుతాం

● ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్

తెనాలి రూరల్, ఫిబ్రవరి 3: తెనాలి పట్టణాన్ని సంపూర్ణ ఆరోగ్యపట్టణంగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ తెలిపారు. శనివారం పట్టణంలోని రామలింగేశ్వరపేట పూలే కాలనీ వద్ద నిర్మించిన మురుగు నీటి శుద్ధిప్లాంటును ఎమ్మెల్యే శివకుమార్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శివకుమార్ మాట్లాడుతూ పట్టణంలోని మురుగు నీటిని శుద్ధి ప్లాంట్ల ద్వారా పరిశుభ్రం చేయించి పర్యావరణ పరిరక్షణకు చర్యలు చేపట్టామన్నారు. రాబోయే 10 రోజుల్లో ప్లాంట్‌ను ట్రైల్ రన్ వేసి అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. దీంతో పట్టణంలో మురుగు నీరు పరిశుభ్రమవ్వడంతో పాటు అనేక వ్యాధులను నివారించవచ్చని అన్నారు. కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ శేషన్న, పలుశాఖల అధికారులు, వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పలువురికి ఇళ్ల పట్టాలు అందజేత .. గతంలో ఎమ్మెల్యే శివకుమార్ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్ర మంలో భాగంగా పర్యటించే సమయంలో పట్టణంలోని 32వ వార్డు యడ్లలింగయ్య కాలనీలోని పలువురు తమకు ఇళ్ల పట్టాలు అందించాలని ఎమ్మెల్యేకు విన్నవించారు. ఆ సందర్భంగా వారికి ఇళ్ల పట్టాలు అందజేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.శనివారం తన కార్యలయంలో ఎమ్మెల్యే శివకుమార్ వారికి పట్టాలు అందచేశారు. ఈమేరకు లబ్ధిదారులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతులు తెలిపారు.

అంకెల గారడి బడ్జెట్‌తో ప్రయోజనం లేదు

పొన్నూరుటౌన్, ఫిబ్రవరి3: అంకెల గారడి బడ్జెట్‌తో పేదలకు వనగూరే ప్రయోజనం లేదన్ని కాంగ్రెస్ నాయకుడు జక్కా రవీంద్రనాథ్ అన్నారు. శనివారం జరిగిన విలేకర్ల సమావేశంలో రవీంద్రనాథ్ మాట్లాడుతూ.. బీజేపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ఆర్థిక నిపుణులకు సైతం అంతుపట్టడం లేదన్నారు. బడ్జెట్‌లో లెక్కల గారడీతో బీజేపీ ప్రభుత్వం పదేళ్లుగా ప్రజలను మోసం చేస్తుందన్ని ఆరోపించారు. కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రాభివృద్ధికి, విభజన హామీల అమలకు ఏమాత్రం నిధులు కేటాయించలేదన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే విభజన హామీల అమలు, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి సాధ్యమవుతాయని జక్కా రవీంద్ర తెలిపారు.

కలెక్టరేట్ ఉద్యోగుల నిరసన

గుంటూరు, ఫిబ్రవరి 3 (ఆంధ్రజ్యోతి): విశాఖపట్టణంలో తహసీల్దార్ రమణయ్య హత్యను ఖండిస్తూ కలెక్టరేట్‌లో రెవెన్యూ ఉద్యోగులు నిరసన వ్యక్తంచేశారు. శనివారం ఉద్యోగులంతా నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏపీఆర్ఎస్ఏ జిల్లా అధ్యక్షుడు కిరణ్‌కుమార్ మాట్లాడుతూ రమణయ్య హత్యకు కారకులను తక్షణమే అరెస్టు చేయాలని కోరారు. అలానే రమణయ్య కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలవాలి డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్‌లు, ఉద్యోగులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధన విధిగా పాటించాలి

● డిప్యూటీ టాన్స్‌పోర్ట్ కమిషనర్ షేక్ కరీం
● విద్యార్థులకు రోడ్డుభద్రతపై అవగాహన సదస్సు


అవగాహన సదసులో ప్రసంగిస్తున్న డీటీసీ షేక్ కరీం

పెదకాకాని, ఫిబ్రవరి 2: ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, వాహనాలు నడిపే సమయంలో హెల్మెట్, సీట్ బెల్ట్‌లను ధరించాలని, సరైన ధ్రువీకరణ పత్రాలను కలిగి ఉండాలని డిప్యూటీ టాన్స్‌పోర్ట్ కమిషనర్ షేక్ కరీం సూచించారు. శనివారం వాసిరెడ్డి వెంకటాద్రి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలలో ఎన్ఎస్ఎస్, సుదీక్షన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలు పురస్కరించుకొని విద్యార్థులకు రోడ్డుభద్రతపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ షేక్ కరీం హాజరు కాగా మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్, రాఘవరావు, మల్లీశ్వరి, సుదీక్ష ఫౌండేషన్ సభ్యురాలు ఆర్.రాజకుమారి, వీవీఐటీ ప్రిన్సిపాల్ డాక్టర్ వై.మల్లికార్జునరెడ్డి పాల్గొన్నారు. డీటీసీ షేక్ కరీం మాట్లాడుతూ.. విద్యార్థులు పరిమితికి మించి కళాశాల బస్సులలో ప్రయాణం చేయకూడదని, సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపటం అత్యంత ప్రమాదకరమని తెలిపారు. హెల్మెట్, సీట్ బెల్ట్‌ధారణ అన్నది ప్రమాదం సమయంలో ప్రాణానికి రక్షణగా ఉంటుందన్నారు. వాహనాలు అధిక వేగంగా నడపటం అత్యంత ప్రమాదకరమని, రాష్ డ్రైవింగ్ సిగ్నల్ జంపింగ్ వంటివాటికి విద్యార్థులు దూరంగా ఉండాలని సూచించారు. అనంతరం విద్యార్థులచే రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి భక్తాసింగ్, వీవీఐటీ అధ్యాపకులు సురేంద్ర మోహన్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఓట్ ఫర్ ఓపీఎస్ కోసం పోస్టుకార్డు ఉద్యమం

చేబ్రోలు, ఫిబ్రవరి3: ఓట్ ఫర్ ఓపీఎస్ కోసం అన్ని రాజకీయ పార్టీలకు పోస్టు కార్డులు రాస్తున్నట్లు యూటీఎఫ్ మండల అధ్యక్షుడు రమేష్‌బాబు తెలిపారు. మండల కేంద్రమైన చేబ్రోలులో శనివారం ఉర్దూ ప్రాథమిక పాఠశాలలో ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఓట్ ఫర్ ఓపీఎస్ ప్రచార పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యూటీఎఫ్ నాయకులు మాట్లాడుతూ 3 లక్షల మంది ఉద్యోగ, ఉపాధ్యాయులు వృధాప్యంలో సామాజిక భద్రతా పెన్షన్ కోసం ఎదురు చూస్తున్నారన్నారు. ఉద్యోగులకు పెన్షన్లు లేకపోవటంతో సమస్య తీవ్రతరం అవుతుందన్నారు. ఎన్నికల ముందు అధికారంలోకి వస్తే వారంలోనే సీపీఎస్ రద్దు చేసి ఓపీఎఫ్ అమలు చేస్తానని హామినిచ్చిన సీఎం జగన్‌రెడ్డి ఆచరణలో అమలును విస్మరించాడని అన్నారు. ఐతే ప్రస్తుతం ఎన్నికల నేపథ్యంలో ఓపీఎస్‌ను అమలు చేయాలని అన్ని రాజకీయ పార్టీలను కోరేందుకు పోస్టుకార్డు ఉద్యమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో యూటీఎఫ్ నేతలు డీ.నాగేశ్వరరావు, కే.శ్రీనివాసరావు, విజరాజు, ఏ.శ్రీనివాసరావు, శ్రీరామమూర్తి, ఎల్వీ రమణారావు పాల్గొన్నారు.


పోస్టర్లు ఆవిష్కరిస్తున్న యూటీఎఫ్ నాయకులు


షిర్డీ సాయిబాబాకు ప్రత్యేక పూలు చేస్తున్న నరేంద్ర కుమార్

ఘనంగా సాయి మందిర వార్షికోత్సవం

● ప్రత్యేక పూజలు నిర్వహించిన ధూళిపాళ్ల నరేంద్రకుమార్

పొన్నూరుటౌన్, ఫిబ్రవరి3: మండల పరిధిలోని ములుకుదురు గ్రామంలో వేంచేసివున్న షిర్డీ సాయిబాబా మందిర వార్షికోత్సవం శనివారం ఘనంగా జరిగింది. 12వ వార్షికోత్సవాని పురస్కరించుకొని ఉదయం సాయి మందిరంలో లక్ష్మీ గణపతి, సుదర్శన, నార సింహా, దత్తాత్రేయ, షిర్డీ సాయి మూల మంత్ర హోమాలు, జయాది హోమాలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే, సంగం డెయిరీ ఛైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ ఈ ప్రత్యేక పూజలో పాల్గొన్ని అర్చకుల నుంచి ఆశీర్వచనాలు అందుకున్నారు. అనంతరం ములుకుదురు షిర్డీ సాయి భక్తుల ఆధ్వర్యంలో అన్న సమారాధన నిర్వహించారు. కార్యక్రమంలో షిర్డీ సాయి సేవా మండలి నిర్వహకులు, ములుకుదురు పరిసర ప్రాంతాల భక్తులు పాల్గొన్నారు


హుండీ ఆదాయాన్ని లెక్కిస్తున్న దేవాదాయ శాఖ సిబ్బంది

హుండీ ఆదాయం రూ. 1.65 లక్షలు

పొన్నూరు టౌన్, ఫిబ్రవరి3: పట్టణంలోని తోటమ్మతల్లి ఆలయ హుండీల లెక్కింపు ద్వారా రూ. 1,65,057 ఆదాయం సమకూరినట్లు ఆలయ మేనేజర్ ఆర్.నాగమల్లేశ్వరరావు తెలిపారు. శనివారం ఆలయంలో దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ బీ.శ్యామలా పర్యవేక్షణలో హుండీల లెక్కింపు నిర్వహించారు. ఐదు నెలల కాలానికి రూ. 1.65 లక్షల ఆదాయం సమకూరింది. లెక్కింపులో ఆలయ ఛైర్మన్ వెంకటేశ్వరరావు, మాజీ ఛైర్మన్ బాల సుందరరావు పాల్గొన్నారు.

మట్కా జూదరుల అరెస్టు

పొన్నూరుటౌన్, ఫిబ్రవరి3: పొన్నూరు పట్టణంలో ఐదుగురు మాట్కా జూదర్లను అరెస్టు చేసిన్నట్లు అర్బన్ సీఐ పీ.భాస్కర్ తెలిపారు. పట్టణంలో గస్తీ తిరుగుతున్న సమయంలో శనివారం బాపట్ల బస్టాండ్ సెంటర్‌లో మట్కా జూదం నిర్వహిస్తున్న ఐదుగురుని అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుంచి రూ.2750 నగదును స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసిన్నట్లు సీఐ తెలిపారు.

పోలీసుల అదుపులో మద్యం విక్రేత


సెబ్ అధికారులు స్వాధీనం చేసుకున్న మద్యం బాటిళ్లు

తెనాలి క్రైం, ఫిబ్రవరి 3: ప్రభుత్వ మద్యం అక్రమంగా అమ్మకాలు సాగిస్తున్న వ్యక్తిని శనివారం అదుపులోకి తీసుకున్నట్లు సెబ్ సీఐ వెంకటాచలం తెలిపారు. మండలంలోని కోపల్లె గ్రామానికి చెందిన బాలావత్తు నాగమల్లేశ్వరరావు 40 బాటిళ్ల ప్రభుత్వ మద్యాన్ని జగ్గడిగుంటపాలెంలో అమ్ముతుండగా గుర్తించి అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. ఈ ఘటనలో నిందితుడిపై కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు సీఐ తెలిపారు.

మద్యం స్వాధీనం.. విక్రేత అరెస్టు

తెనాలి, మారీసుపేట ఫిబ్రవరి 3: పట్టణంలో మద్యం విక్రయిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్లు త్రీటౌన్ పోలీసులు తెలిపారు. శనివారం త్రీటౌన్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రైల్వే స్టేషన్ రోడ్డులో మద్యం విక్రయిస్తున్న బొల్లు రవి అనే వ్యక్తిని అదుపులోకి తీసుకొని, అతని వద్ద నుండి 10 మద్యం బాటిళ్లను స్వాధీనం చెసుకున్నామని పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

దంపతులపై దాడి

తెనాలి, మారీసుపేట ఫిబ్రవరి 3: పట్టణంలో భార్యభర్తలపై దాడి చేసి, దూషించిన వ్యక్తిపై శనివారం కేసు నమోదు చేసినట్లు త్రీ టౌన్ పోలీసులు తెలిపారు. త్రీటౌన్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం స్థానిక సుల్తానాబాదు వద్ద చెరుకులు విక్రయిస్తున్న భార్యభర్తలైన వేముల పెద్ద మల్లి, వెంకటరమణలను పాత కక్షల నేపథ్యంలో కుంచాల పోతురాజు అనే వ్యక్తి దూషించి, దాడి చేసాడని తెలిపారు. వెంకటరమణ ఫిర్యాదు మేరకు పోతురాజుపై కేసు నమోదు చేసి దర్యాప్తుచేస్తున్నట్లు త్రీటౌన్ పోలీసులు తెలిపారు.


జాతీయ స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైన విధ్యార్థులు

జాతీయ హ్యాండ్‌బాల్ పోటీలకు
నారాకోడూరు విద్యార్థులు ఎంపిక

చేబ్రోలు, ఫిబ్రవరి3: జాతీయస్థాయి సబ్ జూనియర్ హ్యాడ్ బాల్ పోటీలకు నారాకోడూరు జిల్లా పరిషత్ హైస్కూల్ ర్థులు ఎంపికైన్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం.ఏడుకొండలు తెలిపారు. శనివారం పాఠశాలలో ఎంపికైన విద్యార్థులకు అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ ఈనెల 7 నుంచి రాజస్థాన్‌లో జరిగే జాతీయ స్థాయి సబ్ జూనియర్ హ్యాండ్ బాల్ పోటీలకు ఆంధ్రప్రదేశ్ జట్టులో తమ పాఠశాల విద్యార్థులు కే.డేవిడ్‌రాజు (బాలుర జట్టుకు), కే.వెన్నెల, బీఏరుషా(బాలికల జట్టుకు) ఎంపికయ్యారు. ఈ నెల 5న రాజస్థాన్ వెళ్లనున్న విద్యార్థులను ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు ఉమాహేశ్వరి, వెంకటేశ్వరరావు అభినందించారు.


ఆహారం పంపిణీ చేస్తున్న టీడీపీ నాయకులు

పేదల ఆకలి తీర్చుతున్న అన్నక్యాంటీన్‌లు

తెనాలి, మారీసుపేట ఫిబ్రవరి 3: మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నక్యాంటీన్‌లు పట్టణంలో పేదలకు ఒకపూట ఆకలిని తీర్చుతున్నాయని టీడీపీ నేత, దాత గంగవరపు రమేష్ అన్నారు. స్థానిక మార్కెట్ సెంటరులోని అన్న క్యాంటీన్‌లో శనివారం గంగవరపు లేక్య పుట్టిన రోజు సందర్భంగా తల్లిదండ్రులు గంగవరపు రమేష్, గీతల సహకారంతో పేదలకు అన్నదానం చేశారు. శివాజిచౌక్‌లో అన్నక్యాంటీన్‌లో రవివరపు కృష్ణారావు వర్ధంతి సందర్భంగా రవివరపు కనకతార, హేమంత్‌కుమార్, హరీష్ కుటుంబ సభ్యుల సహకారంతో ఆహారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాదల కోటేశ్వరావు, కొత్తపల్లి రమేష్, సోమవరపు సాంబశివరావు, రమేష్, వెంకట్, శివప్రసాద్ పాల్గొన్నారు.

బీజేపీ పాలనలో ప్రజలందరికీ సంక్షేమం

● బీజేపీ రాష్ట్ర నేత పాటిబండ్ల రామకృష్ణ



ప్రసంగిస్తున్న పాటిబండ్లరామకృష్ణ తదితరులు

తెనాలి రూరల్, ఫిబ్రవరి 3: బీజేపీ పాలనలో ప్రజలందరికీ సంక్షేమం లభిస్తుందని, దేశంలో, రాష్ట్రంలో అమలవుతున్న పలు సంక్షేమ పథకాలు బీజేపీ ప్రభుత్వం అందిస్తున్నవేనని ఆ పార్టీ రాష్ట్ర నేత పాటిబండ్ల రామకృష్ణ తెలిపారు. శనివారం మండలంలోని అంగలకుదురులో ఈ నెల 9 నుండి ప్రారంభం కానున్న 'పల్లెకు పోదాం' కార్యక్రమంపై బీజేపీ శ్రేణులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్రమోదీ పాలనలో రాష్ట్ర ప్రజలందరూ సంతోషంగా ఉన్నారన్నారు. పేదలందరికి మంచిచేయాలన్న లక్ష్యంతో ప్రధాని నరేంద్రమోడీ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని తెలిపారు. ఈ నెల 9,10,11వ తేదీలలో బీజేపీ ప్రభుత్వం ప్రజలకు చేస్తున్న మేలును ఊరూరా ఇంటింటా ప్రచారం చేద్దామని పిలుపునిచ్చారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ ఆ మూడు రోజులు అందుబాటులో ఉంటూ ఎంచుకున్న గ్రామాల్లో పర్యటిస్తూ ఒక రోజంతా ఆ గ్రామంలోనే ప్రచారం నిర్వహించాలని తెలియజేశారు. రానున్న ఎన్నికల్లో రాష్ట్ర భవిష్యత్తుకు బంగారు బాట వేసే ప్రధాని నరేంద్రమోదీని, బీజేపీ పార్టీని అధికారంలోకి తెచ్చుకుందామని, అదే లక్ష్యంగా అందరం కలిసికట్టుగా పనిచేద్దామని రామకృష్ణ పిలుపునిచ్చారు. మండల పార్టీ అధ్యక్షుడు కడియాల నందకిషోర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ కటారి వాసుదేవనాయుడు, కొత్తపల్లి యోగానందకిషోర్, కాలిశెట్టి రమేష్, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.


సబ్ కలెక్టర్‌కు వినతి పత్రం అందజేస్తున్న కమిటీ సభ్యులు

బాధిత రైతులను ఆదుకోవాలని వినతి

తెనాలి అర్బన్, ఫిబ్రవరి 3 : దుగ్గిరాల శుభం మహేశ్వరి కోల్డ్ స్టోరేజీలో అగ్ని ప్రమాదం కారణంగా పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని సబ్ కలెక్టర్ ప్రకార్ జైన్‌కు శనివారం వినతి పత్రం అందజేశారు. పసుపు రైతుల ఐక్య కార్యాచరణ కమిటీ కన్వీనర్ యార్లగడ్డ శ్రీనివాసరావు మాట్లాడుతూ, చాలా మంది రైతులు పసుపు గిట్టుబాటు ధర కోసం కోల్డ్ స్టోరేజీలో భద్రపరుచుకున్నారన్నారు. కౌలు రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలు లేకపోవడంతో వాటిని చూపలేకపోతున్నామన్నారు. వీరికి కౌలు రైతు కార్డులు కూడా అందలేదని, పట్టాదారు పాసు పుస్తకం సమర్పించాలనే నిబంధన సడలించాలని కోరారు. బొల్లిముంత కృష్ణ, రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదుపై వైద్యాధికారుల విచారణ


విచారణకు వచ్చిన అధికారితో ఉన్నం ధర్మారావు

తెనాలిరూరల్, ఫిబ్రవరి 3: మండలంలోని కొలకలూరు పీహెచ్‌సీలో ల్యాబ్‌టెక్నిషియన్‌గా పనిచేస్తున్న పి. మురళికృష్ణ గత నెల 17న కులంపేరుతో దూషించారని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నేత ఉన్నం ధర్మారావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు శనివారం డీఎంహెచ్‌వో కార్యాలయం నుండి జిల్లా ప్రోగ్రామింగ్ అధికారి చుక్కా రత్నకుమార్ ఆస్పత్రిని సందర్శించి ఘటనపై విచారణ చేశారు. ఉన్నం ధర్మారావు మాట్లాడుతూ బీపీ, షుగర్ వంటి వ్యాధులతో పీహెచ్‌సీ సెంటర్‌కు వచ్చామని ల్యాబ్ టెక్నిషియన్‌గా పనిచేస్తున్న పీ.మురళి కృష్ణ ఓ మహిళతో ల్యాబ్ రూమ్‌లోనే అసభ్యకార్యకలాపాలకు పాల్పడుతూ రోగులకు సకాలంలో రిపోర్టులు ఇవ్వడంలేదని ఆరో పించారు. దీనిపై ప్రశ్నించగా కులం పేరుతో ఇష్టానుసారంగా దూషించారని వివరించిఓచారు. దీనిపై పీహెచ్‌సీ వైద్యాధికారికి ఫిర్యాదు చేశామన్నారు. గతంలో ఇదే టెక్నిషియన్‌పై అనేక ఫిర్యాదులున్నాయని ధర్మారావు తెలిపారు. అతడిపై చర్యలు తీసుకోవాలని విచారణ అధికారిని కోరారు.

ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ వేగవంతం చేయాలి

● కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి
● డివిజన్, మండల స్థాయి అధికారులతో సమీక్ష

గుంటూరు, ఫిబ్రవరి 3 (ఆంధ్రజ్యోతి): నవరత్నాలు - పేదలందరికీ ఇళ్ల పథకం కింద లబ్ధిదారులకు మంజూరు చేసిన ఇంటి పట్టాల రిజిస్ట్రేషన్‌ను వేగవంతం చేయాలని కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం కలక్టరేట్ నుంచి ఆయన జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులతో ఇంటి పట్టాల రిజిస్ట్రేషన్, వైఎస్సార్ ఆరోగ్య శ్రీ కార్డుల పంపిణీ, కుల గణన అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ, వార్డు సచివాలయాల్లో జనవరి 27 నుంచి ప్రారంభమైన ఇంటి పట్టాల రిజిస్ట్రేషన్ ప్రక్రియను ఫిబ్రవరి 9నాటికి పూర్తి చేయాలన్నారు. జిల్లాలో 1,46,280 మంది లబ్ధిదారులను మ్యాపింగ్ చేయాల్సి ఉండగా 1,36,044 మందిని చేశారని, ఇంకా 10,236 మందిని మ్యాపింగ్ చేయాల్సి ఉందన్నారు. వీఆర్‌వోలు ఆయా సచివాలయల్లో ప్రత్యక్షంగా విధుల్లోవుండేలా చూడాలన్నారు. బయోమెట్రిక్ ఆధారంగా రిజిస్ట్రేష న్లు చేపట్టాలని, సర్వే, ప్లాట్ నెంబర్లు, పేర్లు వివరాల నమోదులో తప్పులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అధికారులు ఆయా మండలాల్లో ప్రభుత్వం పంపిణీ చేసిన ఇళ్ల పట్టాల డేటా, లబ్ధిదారుల వివరాలు వారికి కేటాయించిన ప్లాట్లు తదితర అంశాలను పరిశీలించి రిజిస్ట్రేషన్ చేపట్టాలన్నారు. జిల్లా కేంద్రంలో సంయుక్త కలెక్టర్ నేతృత్వంలో కంట్రోల్‌రూమ్ ఏర్పాటుచేసి ఎప్పటి కప్పుడు సమీక్షించడం జరుగుతుందన్నారు. తాడేపల్లిలో పంపిణీ చేయవలసిన 3,777 వైఎస్సార్ ఆరోగ్య శ్రీ కార్డులను వెంటనే పంపిణీచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. వైద్య చికిత్సకు ఆరోగ్య శ్రీకార్డు ద్వారా అందించే నగదు పరిమితి రూ.5 లక్షల నుంచి రూ.25 లక్షల వరకు పెంచిన విషయాన్ని ప్రజలకు తెలియజేయలన్నారు. వైద్య కార్డులు పంపిణీ చేసేటప్పుడు ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు ఆరోగ్యశ్రీయాప్‌ను మొబైల్‌ఫోన్లలో డౌన్లోడ్‌చేయాలన్నారు. ఆయుష్మాన్ భారత్‌కార్డుల ఈకేవైసీ త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జేసీ రాజాకుమారి, తెనాలి సబ్‌కలెక్టర్ ప్రఖార్ జైన్, ఆర్‌డీవో శ్రీఖర్, ఎంపీడీవోలు, తహసీల్దార్లు, మున్సిపల్‌కమిషనర్లు, మండల ప్రత్యేకాధికారులు పాల్గొన్నారు.

క్రీడలలో జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలి

గుంటూరు(తూర్పు), ఫిబ్రవరి3: క్రీడలలో అత్యున్నత ప్రతిభను కనబరిచి జిల్లాను అగ్ర స్థానంలో నిలపాలని కలెక్టర్ ఎం.వేణుగోపాలరెడ్డి అన్నారు. శనివారం స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో ఆడుదాం ఆంధ్రా జిల్లాస్థాయి క్రీడా పోటీల ముగింపు, విజేతలకు బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో జేసీ రాజకుమారి, నగరపాలక సంస్థ కమిషనర్ చేకూరి కీర్తి పలు కార్పొరేషన్ల ఛైర్మన్‌లతో కలసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేణుగోపాలరెడ్డి మాట్లాడుతూ.. ఆడుకుందాం ఆంధ్రా పోటీల్లో జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన క్రీడా జట్టులను రాష్ట్ర స్థాయిలో విశాఖపట్నంలో జరిగే రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. వారికి రవాణా, వసతి సౌకర్యాలను పూర్తి స్థాయిలో కల్పిస్తామన్నారు. అనంతరం జిల్లా క్రీడా అంబాసిడర్స్ జీ.నిత్య సంతోష్(జిమ్నాస్టిక్స్), ఎస్.రవిబాబు (బాడీబిల్డింగ్), రామకృష్ణ సాకేత్(క్యారెమ్స్), వీ.భార్గవి (సైకిలింగ్), బాలజీనాయక్ (వాలిబాల్) లను ఘనంగా సత్కరించారు.


1981వ బ్యాచ్ పూర్వ విద్యార్థుల గ్రూప్ ఫోటో

తిరిగొచ్చిన 'హ్యాపీ డేస్'

● జీఎంసీ 1981వ బ్యాచ్ వైద్య విద్యార్థుల ఆత్మీయ కలయిక

గుంటూరు (మెడికల్) ఫిబ్రవరి 3: గుంటూరు వైద్య కళాశాల 1981వ బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక శనివారం జింకానా ఆడిటోరియంలో జరిగింది. తెలుగు రాష్ట్రాలతో పాటు వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన నాటి పూర్వ విద్యార్థులు శనివారం జరిగిన ఆత్మీయ కలయికకు హాజరయ్యారు. సుమారు 40 ఏళ్ల తర్వాత కలుసుకున్న వీరు ఒకరినొకరు ఆత్మీయంగా పలుకరించుకున్నారు. తమ విద్యాభ్యాసం నాటి కబుర్లు చెప్పుకున్నారు. ఆటపాటలతో ఉల్లాసంగా గడిపారు. నాటి పూర్వ విద్యార్థుల్లో ప్రస్తుతం గుంటూరు వైద్య కళాశాల ప్రిన్సిపాల్ టీటీకే రెడ్డి, మచిలీపట్నం వైద్య కళాశాల ప్రిన్సిపాల్ ఎన్‌వీ సుందరాచారీ, కృష్ణా జిల్లా డీఎంహెచ్‌వో ఎం. సుహాసిని, గుంటూరు జీజీహెచ్ సూపరింటెండెంట్ వై కిరణ్‌కుమార్, ఛాతి హాస్పిటల్ సూపరింటెండెంట్ (హైదరాబాద్) మహమ్మద్ ఖాన్ తదితరులు ఉన్నారు. తమతో విద్యాభ్యాసం చేసి అనంతరం మృతి చెందిన తమ మిత్రులను గుర్తుచేసుకొని రెండు నిమిషాలు మౌనం పాటించారు. జీఎంసీ పూర్వ విద్యార్థి, ఎన్నారై డాక్టర్ పొదిల వెంకట ప్రసాద్ రూ.ఆరు కోట్ల విరాళం అందించడంపై వీరు హర్షం వ్యక్తం చేశారు. పొదిల మరో రూ.2 కోట్ల విరాళం అందించేందుకు ముందకు రావడం అభినందనీయమని డాక్టర్ కిరణ్ కుమార్ తెలిపారు.